


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 5 వెల : 4 మంగళవారం 17 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ ప్రతిభతో 'తబలా వాయిద్యం విశ్వవ్యాప్తం'

● జాకీర్ హుస్సేన్‌కు ప్రధాని మోదీ సంతాపం



న్యూఢిల్లీ, డిసెంబర్ 16: తబలా విద్వాంసుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మృతి పట్ల ప్రధాని మోదీ సంతాపం తెలిపారు. భారత సంప్రదాయ సంగీతంలో విప్లవం తీసుకువచ్చిన ఓ జ్ఞానిగా ఉస్తాద్ జకీర్ హుస్సేన్‌ను గుర్తు చేసుకుంటామన్నారు. ప్రధాని మోదీ తన ట్విట్టర్‌లో స్పందిస్తూ.. లెజెండరీ మ్యాస్ట్రో జకీర్ హుస్సేన్ మృతి బాధకు గురి చేసిందన్నారు. తబలా వాయిద్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన సంగీత కళాకారుడు అని పేర్కొన్నారు. తన తబలా మ్యూజిక్‌తో లక్షలాది మంది అభిమానుల్ని ఆకట్టుకున్నట్లు చెప్పారు. భారతీయ క్లాసికల్ సంప్రదాయాలను.. గ్లోబల్ మ్యూజిక్ తో సమ్మిళితం చేసి.. సాంస్కృతిక ఐకమత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. జాకీర్ హుస్సేన్ ఇచ్చిన ప్రదర్శనలు.. రసభరితమైన బాణీలు.. రాబోయే తరాలకు చెందిన మ్యూజిక్ లవర్స్‌ను ప్రేరేపిస్తూనే ఉంటాయన్నారు. జాకీర్ కుటుంబసభ్యులు, స్నేహితులు, ప్రపంచ సంగీత లోకానికి సంతాపం చెబుతున్నట్లు మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు.

# నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

● సభలో ప్రవేశ పెట్టనున్న న్యాయశాఖ మంత్రి

● అనంతరం జెపిసికి పంపేందుకు సిద్ధం




న్యూఢిల్లీ,డిసెంబర్ 16: దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబం ధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఒకే దేశం–ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించే జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైనట్లు తెలిసింది. మంగళవారం లోక్‌సభలో ఈ బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తాజాగా వెల్లడించాయి. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు తెలిపాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. వాస్తవానికి రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల సవరణ బిల్లును సోమవారం సభలో ప్రవేశ పెట్టనున్నట్లు ముందుగా వార్తలు వచ్చాయి. అయితే తాజాగా రివైజ్ చేసిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో వీటిని తొలగించారు. లోక్‌సభ కార్యదర్శి విడుదల చేసిన రివైజ్డ్ జాబితాలో సోమవారం ఈ రెండు బిల్లులకు సంబంధించిన అజెండాను పెట్టలేదు. దీంతో ఈ బిల్లులు నేడు

వివరాలు 2లో

# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

● 31 లక్షల మందికి ప్రయోజనం

● శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ ప్రకటన



/హైదరాబాద్,డిసెంబర్16: ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కుడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు

వివరాలు 2లో



# జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

● ఉద్యోగాల ఖాళీల అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

/హైదరాబాద్,డిసెంబర్16: తెలంగాణలో ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జాబ్ కేలండర్ ఆధారంగా ఉంటాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉద్యోగాల ఖాళీలు అంచనా వేసి టీజీపీఎస్సీ ద్వారా పరీక్షలను నిర్వహిస్తామన్నారు. ప్రశ్నపత్రాల లీక్, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా పారదర్శకంగా పరీక్షల నిర్వహణ చేప డుతున్నామని తెలిపారు. శాసన మండలిలో ఆయన మా ట్లాడారు. ఉద్యోగాల భర్తీ కోసమే జాబ్

వివరాలు 2లో

# హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

● గతంల ఎన్నడూ లేనంతగా 7.1 డిగ్రీలుగా నమోదు



హైదరాబాద్,డిసెంబర్16: హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపో యాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనం తంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్ సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీ లు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం

వివరాలు 2లో

# ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్



● రుణాలపై తప్పులు నివేదిక సమర్పించిన కాంగ్రెస్ ● రూ.3.89 లక్షల కోట్లు ఉందని ఆర్‌బీఐ చెబితే రూ.7 లక్షల చూపి తప్పుదోవ

● విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్

/హైదరాబాద్,డిసెంబర్16: కాంగ్రెస్ ప్రభుత్వం తమ రాజకీయ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌పై తప్పుడు నివేదికలు వెల్లడించిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని "హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరుతో ఆర్బీఐ విడుదల చేసిన నివేదికలో నిరూపితమైందని కేటీఆర్ అన్నారు. 2014–15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్బీఐ నివేదికలో స్పష్టం చేస్తే.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్లు అంటూ తప్పుదోవ పట్టిస్తుందని విమర్శించారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగానే తప్పుడు సమాచారమిచ్చి, గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని అన్నారు. అందుకే తెలంగాణ శాసనసభ కార్య విధాన మరియు కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం బీఆర్ఎస్ శాసనసభా పక్షం తరఫున ఆర్థిక మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యేల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న అంశంలోనూ సభా హక్కుల నోటీసులు ఇచ్చామని తెలిపారు. లగచర్ల వంటి బాధాకరమైన

వివరాలు 2లో

# వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఒటేయొద్దు : ఢిల్లీ సీఎం అతిషి




న్యూఢిల్లీ,డిసెంబర్ 16: వచ్చే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయొద్దని అక్కడి ఓటర్లకు పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అతిషి.. సల్వార్ కమీజ్, శాలువా, రూ.500 మీ ఐదేళ్ల అవసరాలను తీర్చలేవని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానిం చారు. ఎన్నికలప్పుడు బీజేపీ ఇచ్చే వాటి కోసం ఆశపడొద్దని అతిషి సూచించారు. అర్వింద్ కేజ్రీవాల్ ఆలోచనల నుంచి వచ్చిన ఉచిత కరెంట్, ఉచిత తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మొహల్లా క్లినిక్‌లలో ఉచిత వైద్యం లాంటి మీ ఐదేళ్ల అవసరాలను తీర్చగలుగుతాయని చెప్పారు. ఢిల్లీలో పేదల కోసం పనిచేసే నాయకుడు అర్వింద్ కేజ్రీవాల్ ఒక్కరేనని అతిషి అన్నారు. కాబట్టి పేదలు బీజేపీ నాయకులతో చాలా జాగ్రత్తగా ఉండాలని అతిషి చెప్పారు. ఎందుకంటే బీజేపీ నాయకులు అభివృద్ధి పేరుతో పేదల ఆవాసాలను ధ్వంసం చేస్తారని, పేదల ఓట్లను తొలగిస్తారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార ఆప్, ప్రతిపక్ష బీజేపీ నేతలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నారు.

# పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

- అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ
- ప్రభుత్వం తీరుకు నిరసనగా బిఆర్ఎస్ వాకౌట్
- బకాయిల రాష్ట్రమితి అంటూ సీతక్క కౌంటర్



హైదరాబాద్,డిసెంబర్16: తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వాడి వేడిగా చర్చ జరిగింది. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు విడుదల చేస్తున్నారని..కానీ సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రూ.691 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## జాబ్ క్యాలెండర్ ప్రకారమే నోటిఫికేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

క్యాలెండర్ ప్రకటించామని దశలవారీగా భర్తీ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియామకాలు చేపడతామన్నారు. కాగా, 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, ఈ ఏడాది ఆగస్టు 3న గత అసెంబ్లీ సమావేశాల ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కా రు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెం డర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఇవేవీ లేవు. కేవలం ఫలానా నెలలో నోటిఫికేషన్ ఇస్తాం.. ఫలానా నెలలో పరీక్ష నిర్వహిస్తామన్న వివరాలు మాత్రమే ప్రకటించారు.

## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాండ్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహీర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట (జగిత్యాల) 7.3, కెరమెరి (ఆసిఫాబాద్) 7.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తరాది నుంచి ఈదురుగాలులు, శీతల పవనాలు వీస్తుండటంతో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి జంకుతున్నారు.

## నెహ్రూ లేఖలను మాకు అప్పగించండి

**● రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ**

/న్యూఢిల్లీ, డిసెంబర్ 16: భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ రాసిన లేఖల విషయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి కేంద్ర ప్రభుత్వం లేఖ రాసింది. నెహ్రూ రాసిన లేఖలను తిరిగి అప్పగించాలని ప్రధానమంత్రి సంగ్రహాలయం కోరింది. 2008లో ఆ లేఖలను సోనియా గాంధీ తీసుకెళ్లినట్లు పేర్కొంది. వాటిని తిరిగి అప్పగించే విషయంలో సహకరించాలని లేఖలో విజ్ఞప్తి చేసింది. చరిత్రక ప్రాముఖ్యత కలిగిన నెహ్రూ లేఖలను జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ 1971లో నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీకి అప్పగించింది. అయితే 2008లో యూపీఏ ప్రభుత్వ హయాంలో ఆ లేఖలను సోనియా గాంధీకి పంపారు. అప్పటి నుంచి అవి సోనియా వద్దే ఉన్నాయి. ఆ లేఖలను తిరిగి అప్పగించాలని ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే ప్రధాన మంత్రి లైబ్రరీ కోరింది. దీనిపై స్పందించకపోవడంతో రాహుల్ గాంధీకి డిసెంబర్ 10న మరోసారి లేఖ రాసింది. కనీసం ఫొటో కాపీలు లేదా డిజిటల్ కాపీలైనా అందజేయాలని అందులో కోరింది.

## మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

/హైదరాబాద్,డిసెంబర్16: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగలు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నేడు లోక్‌సభ ముందుకు జమిలి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

సభ ముందుకు రాలేదు. మంగళవారం ఈ బిల్లులు లోక్‌షభ ముందుకు రానున్నట్లు ప్రభుత్వ వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. ఈ క్రమంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు ఉద్దేశించిన 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రణాళికకు శ్రీకారం చుట్టారు. ఎట్టకేలకు పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం లోక్‌సభ లో ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికల నిర్వహణపై అనేక అనుమానాలు నెలకొన్నవేళ దీనిపై విస్తృత సంప్రదింపుల కోసం బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (ఏఖఅ)కి పంపించాలని స్పీకర్ ఓం బిర్లాను కేంద్రమంత్రి అభ్యర్థించనున్నారు. అనంతరం దీనిపై ప్యానెల్ కమిటీ ఏర్పాటుకు సభ్యులను ప్రతిపాదించాలని సభాపతి పార్టీలను కోరనున్నారు. సాయంత్రానికి కమిటీ సభ్యులను ప్రకటించే అవకాశం ఉంది. పార్లమెంట్‌లో పార్టీల సంఖ్యాబలం ఆధారంగా కమిటీలో వారికి చోటు దక్కుతుంది. అంటే అతిపెద్ద పార్టీ అయిన భాజపా నుంచి ఒక ఎంపీ కమిటీ ఛైర్మన్‌గా ఉంటారు. తొలుత ఈ ప్రతిపాదిత కమిటీకి 90 రోజుల సమయం కేటాయిస్తారు. అవసరాన్ని బట్టి ఆ తర్వాత దాన్ని పొడిగిస్తారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో జమిలి ప్రణాళికకు ఇటీవల కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులను కేంద్ర కేబినెట్ ఈనెల 12న ఆమోదించింది. వీటిని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే లోక్‌సభ ముందుకుతీసుకురావాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉంది. ప్రస్తుత శీతాకాల సమావేశాలు ఈనెల 20తో ముగియనున్నాయి.

## కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదరం రాజనరసింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారుతెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కుడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హతా ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేబడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కుడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్లుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారని.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణా ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

## ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన జరిగినప్పుడు, టూరిజంపైన అసెంబ్లీలో చర్చ పెట్టడం ప్రభుత్వ ప్రాధాన్యతలకు అద్దం పడుతుందని కేటీఆర్ విమర్శించారు. లగచర్ల అంశంపై శాసనసభలో చర్చించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశామని తెలిపారు. అసలైన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం సవరణ స్టేట్‌మెంట్ ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సవరణ ఇవ్వని పక్షంలో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కోరారు. గతంలో తానే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిపై ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌ను అప్పటి స్పీకర్ మనోహర్ అంగీకరించారని గుర్తుచేశారు. దానిపై అప్పుడు సభలో చర్చ జరిగిందని పేర్కొన్నారు. గతంలో ఉన్న పద్ధతులు, సాంప్రదాయాలకు అనుగుణంగా ప్రివిలేజ్ మోషన్ కు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను విజ్ఞప్తి చేశామని తెలిపారు. గతంలో ఉన్నటువంటి సాంప్రదాయాలను పరిగణలోకి తీసుకుని సభా హక్కుల ఉల్లంఘన తీర్మానానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనసభలో అనుమతి ఇస్తారని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఇతర కాంగ్రెస్ నేతలు అప్పులపై బయట కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. 7 లక్షల కోట్ల అప్పు అంటూ లేని అప్పు గురించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లు చెబుతున్న అప్పుల లెక్కలు తప్పు కాబట్టి.. ఈ ప్రభుత్వం కడుతున్నామని చెబుతున్న నెలకు 6వేల 500 కోట్ల వడ్డీ లెక్కలు కూడా తప్పే అని స్పష్టం చేశారు. ఏడాదికి కేవలం రూ.22 వేల కోట్ల వడ్డీ మాత్రమే కడుతున్నారని చెప్పారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా కేవలం టూరిజంపైనే రాష్ట్ర ప్రభుత్వం చర్చకు స్వీకరించడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఢిల్లీ టూరిజం, జైలు టూరిజం బాగా నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఢిల్లీకి 100కి పైగా చేసిన పర్యటనలతో ఢిల్లీ టూరిజం బాగా పెరిగిందని విమర్శించారు. మరోవైపు 40 మంది లగచర్ల రైతులను జైలులో పెట్టడం, ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న సోషల్ మీడియా కార్యకర్తల నుంచి మొదలుకొని పార్టీ నాయకులను జైల్లో పెడుతున్న జైలు టూరిజం.. బెయిల్ వచ్చిన తర్వాత కూడా నటులను జైలులో ఉంచుతున్న జైలు టూరిజం.. ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతుంటే జైలుకు పంపిస్తామని ముఖ్యమంత్రి చేస్తున్న జైలు టూరిజం.. ఈ విధంగా తెలంగాణలో జైలు టూరిజం బాగా నడుస్తుందని అన్నారు. సర్పంచ్‌ల సమస్యలపై కూడా శాసన సభలో చర్చకు లేవనెత్తామని కేటీఆర్ తెలిపారు. సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశామన్నారు. గత నెలలో బడా కాంట్రాక్టర్లకు ఇచ్చిన రూ.1200 కోట్ల నిధుల్లో సగం ఇస్తే.. సర్పంచ్‌ల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాలని స్పీకర్ కు కూడా విజ్ఞప్తి చేశామని నచెప్పారు. లగచర్ల అంశంపై కూడా సభలో చర్చించాలని స్పీకర్‌ను కోరినట్లు కేటీఆర్ తెలిపారు. రైతులను అక్రమంగా జైలులో ఉంచిన కాంగ్రెస్ సర్కార్ తీరుపై రాష్ట్ర ప్రజలు ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరిని శాసన సభలో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ఖేల్ ఖతం అని తెలుసు

**● అందుకే కెసిఆర్ సభకు రావడం లేదు: మంత్రి కోమటిరెడ్డి సెటైర్లు**



/హైదరాబాద్,డిసెంబర్16: ఐదుగురు ఉన్నప్పుడు ప్రతిపక్ష నేతగా భట్టి విక్రమార్క రోజూ సభకు వచ్చారని.. 38 మంది ఉన్న బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ ఎందుకు రావడం లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి కంటే ఎక్కువ విలువ ప్రతిపక్ష నాయకుడికి ఉంటుందన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ఖతం అవుతుంది అని కేసీఆర్ ముందే తెలుసుకొని సభకు రావడం లేదన్నారు. అసెంబ్లీ లాబీల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం కేసీఆర్‌కు లేదని.. అందుకే అసెంబ్లీ వస్తలేరు అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. కొడుకు , అల్లుడు , బిడ్డలను తాము పట్టించుకోమన్నారు. డీలిమిటేషన్‌లో 34 అసెంబ్లీ సీట్లు, 7 ఎంపీ సీట్లు పెరుగుతాయన్నారు. జమిలి డ్రాఫ్ట్ రెడీ అయిందన్నారు. మా సీఎం , మంత్రులు పబ్లిక్‌కి అందుబాటులో ఉంటున్నాము ప్రతిపక్ష హోదా లేకున్నా ఖర్గే, అదిర్ రంజన్ చౌదరి పార్లమెంట్‌కి వెళ్లారన్నారు. బ్జడెట్ సమావేశాల వరకు కొత్త మంత్రివర్గం రెడీ అవుతుందని ఆయన వెల్లడించారు.కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణలో ఎవరికి పదవులు అనేది ఎవరు చెప్పలేరన్నారు. ఈ విషయం పార్టీ అధిష్ఠానం, సీఎందే తుది నిర్ణయమన్నారు. పాలమూరు నుంచి శ్రీహరికి కచ్చితంగా మంత్రి పదవి.. ఇది మాత్రం చెప్పగలనన్నారు. నల్గొండలో 2018లో భూపాల్ రెడ్డిని వికలాంగుడు అనే సానుభూతితో గెలిపించారంటూ మంత్రి విమర్శించారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ ఓడారు.. నేనెంత అంటూ వ్యాఖ్యానించారు. కల్వకుర్తిలో ఎన్టీఆర్ మీద చిత్త రంజన్ ఇంట్లో నుంచి గెలిచారన్నారు. తన మీద గెలిచేందుకు బూర నర్సయ్య రూ.80 కోట్లు ఖర్చు పెట్టారని.. అయినా తానే గెలిచానన్నారు. ప్రతిపక్ష ఎంపీగా ఎన్నో రోడ్ ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. గడ్కరీ నిన్న సీఎంకు చెబుతూ.. వెంకన్న నాకు చోటా బాయ్ అన్నారన్నారు.

## హైదరాబాద్ కాంగ్రెస్ సమీక్ష రసాభాస.... మంత్రి పదవి కోసం అంజన్ కుమార్ పట్టు..!

/హైదరాబాద్,డిసెంబర్16: గాంధీభవన్‌లో సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ తెలంగాణ ఇన్ చార్జ్ దీపాదాస్ మున్షీ నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా ముగిసింది. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వ్యాఖ్యతో దీపాదాస్ మున్షీ సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. తన కొడుకు అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఇచ్చినంత మాత్రాన తమ కుటుంబానికి మరో పదవికి ఇవ్వకూడదా? అని అంజన్ కుమార్ యాదవ్ నిలదీశారు. తనకు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు.2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన అంజన్ కుమార్ యాదవ్ 2014, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ స్థానం నుంచి ఓటమి పాలయ్యారు.

## పంచాయితీలకు బిల్లుల చెల్లింపు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేశారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వమే ఈ బకాయిలు చెల్లించాల్సి ఉంటే బాగుండేదని చురకలంటించారు. బిఆర్ఎస్ అంటే బకాయిల రాష్ట్ర సమితిగా మారిందని దుయ్యబట్టారు. సర్పంచ్ ల బకాయిలు తమ ప్రభుత్వానికి బిఆర్ఎస్ వారసత్వంగా ఇచ్చిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రతి నెలా రూ.274 కోట్లు గ్రామ పంచాయతీలకు ఇచ్చామని హరీశ్ చెప్పారు. అయితే ప్రభుత్వ తీరునకు నిరసనగా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం ఉదయం మళ్లీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు మాట్లాడుతూ.. సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ. 691 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని.. రాష్ట్రంలో బడా కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు వస్తున్నాయి విమర్శించారు. ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారని నిలదీశారు. గవర్నర్, మంత్రులను కలిసి సర్పంచులు మొరపెట్టుకున్నారని.. చలో అసెంబ్లీ చేపడితే నిరసనకారులను అరెస్టు చేశారని చెప్పారు. అయితే, సర్పంచుల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వట్లేదని బిఆర్ఎస్ మెంబర్స్ నిరసన తెలుపుతూ..శాసనసభ నుంచి వాకౌట్ చేశారు.

## హైదరాబాద్‌లో ఆగని డ్రగ్స్ దందా

**● మీర్‌పేట్‌లో భారీగా పట్టుబడ్డ డ్రగ్స్**

/హైదరాబాద్,డిసెంబర్16: తెలంగాణ నార్కోటిక్ అధికారులు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నా.. హైదరాబాద్‌లో డ్రగ్స్ దందా మాత్రం ఆగడంలేదు. తాజాగా మీర్‌పేట్‌లో భారీగా డ్రగ్స్ పట్టుబడడం కలకలం రేపుతోంది. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేశారు టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వారి నుంచి 53 కేజీల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ విక్రయానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు పోలీసులు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా రక్షణ స్వాధీనం చేసుకున్నారు ఎల్బీనగర్ జోన్ ఎస్‌వోటీ పోలీసులు. మీర్‌పేట్ పోలీసులతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. ఈ తనిఖీల్లో పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు నిందుతుల నుంచి కోటి 25 లక్షల రూపాయల విలువచేసే 53.5 కిలోల పప్పీస్ట్రా డ్రగ్ సీజ్ చేశారు రాచకొండ పోలీసులు.రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపిన వివరాల ప్రకారం ఈజీ మనీ కోసం అలవాటు పడిన నిందితులు నార్కోటిక్ డ్రగ్స్ ను విక్రయించాలని ప్లాన్ చేశారు. ఇందులో భాగంగా రాజస్థాన్‌కు చెందిన మంగీలాల్, బిష్ణోయ్ మంకీలాల్ దాకా రామ్ ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్‌కు చెందిన పింటూ అనే వ్యక్తి నుంచి పప్పీస్ట్రా మాదకద్రవ్యాలని తక్కువ ధరకు కొనుగోలు చేసి హైదరాబాదులో విక్రయిస్తున్నారు. పక్కా సమాచారం తెలుసుకున్న రాచకొండ ఎస్‌వోటీ పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుఅయితే ఈ మాదకద్రవ్యాలను లారీలు, బస్సులు, ట్రైన్ ద్వారా నగరానికి తీసుకువచ్చి కస్ట్యూమర్లకు అమ్ముతున్నారని రాచకొండ సీపీ తెలిపారు 2023లో మంకీలాల్ బిష్ణోయ్‌ను హయత్ నగర్ పోలీసులు డ్రగ్స్ కేసులో అరెస్టు చేసినట్టు సీపీ తెలిపారు. ఇతనిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేస్తామని సీపీ తెలిపారు. కాగా మెయిన్ పెడ్లర్ గా ఉన్న పింటూను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

# సమస్యలపై వినతి



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ గారి నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే గారు వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే గారికి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.గాజులరామారం విలేజ్ లో సీసీ రోడ్ సాంక్షన్ చేయించినందుకు సోమవారం స్థానిక విలేజ్ వారు శ్రీశైలం గౌడ్ గారిని సన్మానించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ గారు సిసి రోడ్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, కిష్టారెడ్డి, సంజీవరెడ్డి, ఎల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, యాం సాగర్, టైసన్, యశ్వంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుజిత్ రెడ్డి, ఋషి కుమార్ లక్ష్మారెడ్డి, వెంకట్ స్వామి, లక్ష్మయ్య, సురేష్ పాల్గొన్నారు

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని లోక్ సభలో ప్రశంసించిన లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా

**- కరువు నుంచి రాయలసీమ రైతులు బయటపడడానికి ఏమైన చర్యలు తీసుచుంటున్నారా**
**- వాతావరణ మార్పుల ప్రాజెక్టు కొనసాగించి పాడి- పరిశ్రమ రైతులను ఆదుకోండి**
**లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలు**




ఆంధ్రప్రదేశ్ : తొలిసారి లోక్ సభకు ఎన్నికైన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి సమస్యలపై చక్కగా, నిర్మొహమాటంగా, ధైర్యంగా మాట్లాడడంపై సోమవారం లోక్ సభలో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా ప్రసంశించడంతో లోక్ సభలో సభ్యులు బల్లలు తడుస్తూ హార్షం వ్యక్తం చేశారు. నిత్యం కరువు భారిన పడుతున్న రాయలసీమ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఏమైనా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందా అని సోమవారం లోక్ సభలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నించింది. రాయలసీమ రీజన్ లోని 54 మండలాలలో సకాలంలో వర్షాలు కురువక వేసిన పంట చేతికి వచ్చే పరిస్థితి లేదని, మా నంద్యాల జిల్లాలోని 29 మండలాల్లో 16 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, కరువు నుంచి రాయలసీమ రైతులను బయటపడేచేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందా అని ఎంపీ శబరి కోరింది. ఆంధ్రప్రదేశ్ లో 2016 న టీడీపీ ప్రభుత్వం వాతావరణ మార్పుల ప్రాజెక్టు ( క్లయిం మాటిక్ ఇంటన్స్ ప్రాజెక్టు ) ప్రవేశపెట్టి కరువు నుంచి రైతులను ఆదుకునేందుకు పాడి - పరిశ్రమ తీసుకోచ్చిందని, అయితే గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏమాత్రం పట్టించుకోకుండా మూలన పడేసిందని ఆ పాడి పరిశ్రమ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం కొనసాగించేలా ఏమైన చర్యలు తీసుకుంటుందా అని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నలు వేయగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ సమాధానం ఇస్తూ పాడి పరిశ్రమ ప్రాజెక్టు నిరంతరం కొనసాగుతున్నదని, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం, నెల్లూరు, విజయనగరం జిల్లాలలో ఈ ప్రాజెక్టు అమలులో ఉందని, వాటిని కొనసాగిస్తామని, కరువు రైతులకు కేంద్రం అండగా ఉంటుందన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులుగా సంగినేని భీమరాజు

**వర్ధన్నపేట,డిసెంబర్16( న్యూస్ 9 ):-**తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా సంగినేని భీమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం వర్ధన్నపేట మండల ఇల్లంద గ్రామంలోనీ ముదిరాజ్ ఇలవెల్పైన శ్రీ పెద్దమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల ప్రాంగణంలో రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, ప్రధాన కార్యదర్శి పల్లెబోయినా అశోక్ ఆదేశాల మేరకు జిల్లా



అధ్యక్షుడు బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజినీ కాంత్ చేతుల మీదుగా ఇల్లంద గ్రామానికి చెందిన సంఘినేని భీమ్ రాజ్ ముదిరాజ్ నీ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి, కుల సభ్యుల సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముదిరాజుల సంక్షేమం కోసం, వారి అభివృద్ధికై పాటుపడుతానని తెలిపారు. అనంతరం భీమరాజు మాట్లాడుతూ ముదిరాజుల హక్కుల కొరకు, అన్ని వర్గాలను కలుకుని ముందుకు సాగుతానని, అందుకు నా శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. నా నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించిన నాయకులకులకు, కులభందువులకు కుతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాష్, కార్యదర్శి పల్లెబోయినా అశోక్, అర్బన్ జిల్లా అధ్యక్షుడు బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్, వరంగల్ జిల్లా చీఫ్ ప్రమోటర్ చొప్పరీ సోమయ్య, రూరల్ అధ్యక్షుడు పొన్నం మొగిలి, వరంగల్ యువ అధ్యక్షుడు అమర్ చంద్, ఎన్ ఆర్ ఐ అధ్యక్షుడు రాజ్కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి నీరతి సదానందం, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బిళ్ళ శివ శంకర్, కుల పెద్దలు సుంకరి సాంబయ్య, పిట్టల భాస్కర్, పిట్టల కుమారస్వామి, కొండ ఉప్పాలయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు సుంకరి స్వామి, ఉపాధ్యక్షులు మాట్టేపెల్లి సుభాష్, డైరేకర్లు సుంకరి భిక్షపతి, బొల్లా సదానందం, కుల సభ్యులు అంబటి ఎల్లాస్వామి, కొండ సందీప్, అన్నెబోయిన రాజు, ముద్రబోయిన సంబరాజు, సంఘినేని సుధాకర్, సుంకరి బాబు, బస్స వెంకటనరసు, కుమ్మం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల విమర్శలకు చేతలతోనే సమాధానం

**-ప్రజా పాలనలో సంక్షేమానికే పెద్ద పీఠ**
**-గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**-చిల్లర విమర్శలకు ప్రజలే సమాధానం చెప్తారు**
**- మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు**



**వర్ధన్నపేట,డిసెంబర్ 16( న్యూస్ 9 ): –**
వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు గారి ఆదేశాల మేరకు సోమవారం నల్లబెల్లి గ్రామంలోని లోని ప్రజలు మార్పు కోరుకుని ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వంలో సంక్షేమానికే పెద్ద పీఠ వేసి కాంగ్రెస్ ప్రభు త్వం పాలన సాగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, బిర్రు రాజు అన్నారు. సోమవారం రోజు మండలంలోని నల్లబెల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బిర్రు రాజు ఆయన స్వంత నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ , జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం హాజరయ్యారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ. బిఆర్ఎస్ పాలనలో చిద్రమైన గ్రామీణ వ్యవస్థను పునరుజ్జీవింపజేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని బాద్యత కలిగిన పార్టీ కార్యకర్తలు సైతం అందులో బాగస్వాములుగా మారి గ్రామాన సర్వ అభివృద్ధికి పాడుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం లాగ కేవలం మాటలకే పరిమితం కాకుండా గ్రామాల్లో సమస్యలను పరిష్కరించడంలో చేతల ప్రభుత్వంగా కాంగ్రెస్ ముందుకు పోతున్నదని అన్నారు.రాష్ట్రంలో ఎడాది పాలన పూర్తి చేసుకున్న ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన కీలక హామీలను అమలు చేసే దిశగా పాలన సాగిస్తూనే ప్రజలకు అవసరమై సంక్షేమాన్ని సాగిస్తున్నదని అన్నారు. రైతులకు రుణమాఫీ పేర 10 ఏండ్లు పాలించి ఒక్క రైతుకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేని బిఆర్ఎస్ దేశంలోనే కనివిని ఎరుగని రీతిలో ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘటన కాంగ్రెస్ పార్టీదని అన్నారు..కేవలం సంవత్సర కాలంలో రైతుల సంక్షేమానికి రూ. 50 వేల కోట్లకు న్కెగా నిధులు ఖర్చు చేసి రాష్ట్రంలో రైతులపై కాంగ్రెస్ పార్టీకున్న చిత్త శద్ధికి నిదర్శనమన్నారు.అధే విధంగా రాష్ట్రంలో మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమంలో భాగంగా కీలకమైప కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంద న్నారు.బిఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను నిలువునా ముంచిన కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్న 10 నెలల్లోనే 55 వేలకు పైగా ఉద్యోగాలిచ్చిన ఘటన కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఇచ్చిన మాట మేరకు ప్రజలకు అందుబాటులో ఉంటి కాంగ్రెస్ సాగిస్తున్న పాలనను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆశిర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామాల్లో వచ్చే స్పందనే ప్రతిపక్షాల నోరు మూతపడుతుందని అన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని గుర్తించి బాధ్యతగా నడుచుకోవాలని వారు ప్రతిపక్షాలను హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, జక్కి గోపాల్,సోసైటి డ్కెరెక్టర్ మల్యాల దేవెందర్, జన్నపురెడ్డి సంపత్‌రెడ్డి,ఎండీ జాఫర్,బిర్రు యాకయ్య,గిరగోని యాదగిరి,దొమకొండ ప్రబాకర్, శ్రీపాద శ్రీను,సోమల్ల కుమార్,బోడపట్ల కుమారస్వామి, బిర్రు రమేష్ గ్రామ రైతులు, కార్యకర్తలు , నాయకులు పాల్గోన్నారు.

# విద్యార్థులకు ఆంగ్ల వ్యాకరణ (స్పోకెన్ ఇంగ్లీష్) పుస్తకాల పంపిణీ

**-విద్యతోనే ఉన్నత శిఖరాలను అవరోదించగలరు**
**-జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్**




**వర్ధన్నపేట,డిసెంబర్ 16( న్యూస్ 9):-** వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో చమక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఆంగ్ల వ్యాకరణ (స్పోకెన్ ఇంగ్లీష్) పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ , నిర్వాహకులు చమక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విద్యావేత్త ప్రొఫెసర్ మహమ్మద్ ఆజామ్ హాజరై మాట్లాడుతూ. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అవరోధించాలంటే చదువు ద్వారానే ఏ లక్ష్యాన్నైనా నెరవేర్చగలరని అన్నారు. భవిష్యత్తులో ప్రపంచంతో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనేది అత్యవసరమైన పరిస్థితి అని ఆంగ్లజ్ఞానంతోటే తమ లక్ష్యాలను నెరవేర్చుకోగలరని విద్యార్థులకు సూచించారు. చమ్మక్ ఫౌండేషన్ ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు క్రీ,శే,, విద్యావేత్త శ్రీ వెంకట్ నారాయణ గారి జ్ఞాపకార్థం పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చి కంప్యూటర్ పై అవగాహనతో కోడింగ్ లాంటి కోర్సులు విద్యార్థులు ప్రాథమిక స్థాయిలోనే అవగాహన కలిగి ఉండాలని భవిష్య విద్యా విధానానికి తగ్గట్టుగా విద్యను అలవర్చుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ చెంగల శ్రీలత, ఉపాధ్యాయులు తాటికాయల కుమార్, పి ఈ మరియు ఉపాధ్యాయురాలు యువజన నాయకులు మరిపట్ల సందీప్ రాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ కవచం నిర్లక్ష్యం ఫలితం

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రయాణం ప్రమాదకరమైనదిగా మారింది. ఇటీవల కాలంలో పెరుగుతున్న ఘటనలు ..మన ముందున్న లెక్కలు ఈ విషయం చెబుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్ ప్రమాదలు ఎక్కువగా జరుగుతున్నాయి. వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారు కూడా ద్విచక్ర వాహనదారులే అధికం. దీనికి వారి నిర్లక్ష్యం కూడా కారణమవుతోంది. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, హెల్మెట్ అవసరం లేదని, ఇది శిరోభారమని భావించేవారు మనలో చాలా మందే ఉన్నారు. హెల్మెట్ భారం కాదు అది ఒక రక్షణ కవచం. యువత బైక్ ఎక్కితే చాలు రయ్ రయ్ మని దూసుకుపోతుంటారు. మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలు తీసుకుంటున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. శరీరానికి తలకాయ ప్రధానం, ఇంద్రియాలలో నైనం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం' అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలే. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది.
అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని 'భారతదేశంలో మహిళలు–పురుషులు 2023' నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. తెలుగు రాష్ట్రాలలో హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపేవారి సంఖ్య అధికంగా ఉంది. హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా 'హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల ఏపీలో 667 మంది చనిపోయారని' తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రిం చుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని 'మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి.
దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది.
మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే? ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమే నన్న విషయం గుర్తించాలి.

## ప్రజా సమస్యల నుంచి పారిపోతున్న కాంగ్రెస్ - ఎంత తప్పించుకున్న కాంగ్రెస్ పాలనను ఎండగడతాం : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** ప్రజా సమస్యల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు జగదీశ్ రెడ్డి విమర్శించారు. ఎంత తప్పించుకున్నా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సోమవారం జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెప్పారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రజలపై పడిందని విమర్శించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చివేసిందని మండిపడ్డారు. మూసీ సుందరీకరణ పేరుతో బడాబాబులకు దోచిపెట్టే కుట్రకు తెరతీసిందని ఆరోపించారు. లగచర్ల రైతులపై ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తోందని తెలిపారు. జైలులో ఉన్న లగచర్ల గిరిజన రైతులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లారని అన్నారు. లగచర్ల ఘటనపై చర్చకు కోరితే ప్రభుత్వం పారిపోయిందని తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ రాష్ట్ర ప్రభుత్వంలో భాగం కాదన్న విషయం గుర్తించాలని జగదీశ్ రెడ్డి సూచించారు. స్పీకర్ మా నోరు నొక్కుతున్నారని తిట్లు తిట్టేవారికే అవకాశం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. లగచర్ల రైతుల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తిపై ప్రభుత్వం కాకి లెక్కలు చెబుతోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలన నుంచి పారిపోతోందని అన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com news9.india News9India_ news9telugudaily

## బాసంగారి రమేశ్ ఆశయాలను
# కొనసాగిద్దాం



- యువత ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలి
- మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు
- సిద్దిపేటలో బాసంగారి రమేశ్ వర్ధంతి వేడుకలు
- రమేశ్ విగ్రహానికి పూలమాల,నివాళి

**సిద్దిపేట, డిసెంబర్ 16**
సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ బాసంగారి రమేశ్ ఆశయాలను కొనసాగిద్దామని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు.సోమవారం బాసంగారి రమేష్ 24 వ వర్ధంతి ని భారత్ నగర్ లోని రమేష్ విగ్రహం వద్ద బాసంగారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు.కార్యక్రమంలో రాజకీయాలకు అతీతంగా సిద్దిపేట నాయకులు పాల్గొన్నారు. సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ నాయకులు రమేశ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.బాసంగారి రమేష్ పదవుల కోసమో ఫ్యాషన్ కోసం రాజకీయాలు చేయలేదని, పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన నిత్యం పరితపించేవారని గుర్తు చేశారు.సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ గా పట్టణానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి,పాల సాయిరాం,శివప్ప,యాదం, కుర బాల్ రెడ్డి,దూది శ్రీకాంత్ రెడ్డి, గ్యాదరీ రవి,కుమార్, జి.శ్రీనివాస్,వినోద్ మేధాని,యోగి, జనార్ధన్, జర్నలిస్టు లు రంగధాంపల్లి శ్రీను,ఆకుల పాండు, యాదవరెడ్డి, రాజబాబు, రాంరెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు
# వెంటనే చెల్లించాలి

- గత ప్రభుత్వ బిల్లులు ఎందుకిస్తామనడం సరికాదు
- సర్పంచ్ ల బిల్లులపై హరీశ్ రావు ప్రశ్నించడాన్ని స్వాగతిస్తున్నాం
- సిద్దిపేట నియోజకవర్గ మాజీ సర్పంచులు
- సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం



**సిద్దిపేట, డిసెంబర్ 16**

సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదన్న భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్పంచులకు బిల్లులు ఇవ్వడం లేదని, ఎన్నికలకు వెళ్లడం లేదని సిద్దిపేట నియోజకవర్గ మాజీ సర్పంచులు కాల్వ ఎల్లయ్య, ఉమేష్ చంద్ర, ఆంజనేయులు, పరశురాములు గౌడ్ అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సిద్దిపేట నియోజకవర్గం బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ లు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత సర్పంచ్ల పై కక్ష కట్టి ఉందని ఆరోపించారు. గత ప్రభుత్వం అన్ని గ్రామాలలో సౌకర్యాలు మెరుగుపరిచి ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. సర్పంచులకు బిల్లులు ఇస్తే వచ్చే ఎన్నికల్లో వారందరూ పోటీ చేస్తే కాంగ్రెస్ గెలవడం కష్టమన్న ఉద్దేశంతోనే బిల్లులు ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో హరీష్ రావు సర్పంచ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం పొంతన లేని సమాధానం చెప్పడం సరికాదన్నారు. పెండింగ్ బిల్లులపై సర్పంచులు ఎలాంటి నిరసన కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకపోయినా అర్ధరాత్రి మాజీ సర్పంచ్లను అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో చేసిన పనులకు బిల్లులు మేమెందుకు ఇస్తానని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటన్నారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన సర్పంచులు బిల్లులు రాక ఇప్పుడు కూలీ పనులకు వెళ్లి మిత్తి లు కడుతున్నామన్నారు. మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. సర్పంచుల ఆవేదనను అసెంబ్లీలో ప్రస్తావించినందుకు మాజీ మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పలు గ్రామాల మాజీ సర్పంచులు అజీజ్, నవీన్, రవీందర్ గౌడ్, బిక్షపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను బేషరతుగా
# విడుదల చేయాలి



- లగచర్ల అంశంపై చర్చకు పట్టుబట్టాం
- టూరిజం ప్రాధాన్యతనా? రైతులు ప్రాధాన్యతనా?
- బీఏసీ అంటే బిస్కెట్ అండ్ చాయ్ సమావేశం కాదు
- బీఏసీ లో చర్చ జరగలేదనే వాకౌట్ చేశాం
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద హరీశ్ రావు

**సిద్దిపేట, డిసెంబర్ 16**



లగచర్ల రైతులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పడం తో పాటు వారిని బేషరతుగా విడుదల చేయాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యం టూరిజమా, లేక రైతులా అని ఆయన ప్రశ్నించారు. బీఏసీ సమావేశం వాకౌట్ చేశారు. సోమవారం ఈ సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ లగచర్ల రైతులు 30 రోజుల నుంచి జైలులో ఉన్నారని, ఆ గిరిజన రైతులకు సంకెళ్లు వేసి, యావత్ రాష్ట్ర రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అవమానపరుస్తోందన్నారు. లగచర్ల అంశంపై చర్చ చేయాలని బీఆర్ఎస్ పార్టీ బీఏసీలో అడిగితే టూరిజం మీద మాట్లాడమన్నదని, అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశామన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతులను బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం అవమాన పర్చిందన్నారు. మా భూములు మాకు కావాలన్న పాపానికి గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బేడీలు వేసిన అధికారులను శిక్షించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. శాసన సభలో ఎన్ని రోజులు చర్చ జరుపుతారో చెప్పట్లేదని, ఏ ఏ అంశపై మాట్లాడతారో చెప్పట్లేదన్నారు. బీఏసీ అంటే బిస్కెట్ చాయ్ తాగడం కాదని, బీఏసీలో చర్చ జరగడం లేదు. అందుకే తాము వాకౌట్ చేశామన్నారు.

## గురుకుల విద్యార్థులు
# సంతోషంగా ఉన్నారు



- ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడం సరికాదు
- గురుకుల విద్యకు ప్రభుత్వం పెద్దపీట
- రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి పూజల హరికృష్ణ
- మిట్టపల్లిలో సోషల్ వెల్ఫేర్ పాఠశాల సందర్శన

**సిద్దిపేట, డిసెంబర్ 16**
కాంగ్రెస్ హయాంలో గురుకుల విద్యార్థులు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ చార్జి పూజల హరికృష్ణ అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి లో సోషల్ వెల్ఫేర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలపై ప్రతిపక్షాల ఆరోపణలు సరికావన్నారు. విద్యార్థుల కోసం డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేస్తున్నారన్నారు. రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ ని, పూజల హరికృష్ణ ను పాటశాల అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వారు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్,చేనేత విభాగం చైర్మన్ గూడూరు శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలీముద్దీన్, బొమ్మల యాదగిరి, మార్క సతీశ్, దాస అంజన్న, గోపి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు,గాయసూద్దీన్, జిల్లా మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, మిద్దె రవి, అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి,గుర్రం అంజి రెడ్డి, రాములు,నంగునూర్ అధ్యక్షులు తప్పట శంకర్, తొగుట ఎంపీపీ నరేందర్ రెడ్డి, చెంది శ్రీనివాస్,ఎర్రబోలు రాజి రెడ్డి,జనార్దన్ రెడ్డి,అక్బర్, కర్ణాకర్, బాబీష్ రషద్,బైరి శేఖర్,అజమాత్ వనజ,నవీన్ ముదిరాజ్, రజని,దుర్గ ప్రసాద్,సన,అధ్యాపాకులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. గత ఆరేండ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి పడిపోయాయి. హెచ్‌సీయూ, మౌలాలీలో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడుపల్లి 9.9, కుత్బుల్లాపూర్, మచ్చబొల్లారం 10.2, శివరాంపల్లి 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్‌నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12, నేరెడ్‌మెట్ 12.1, లంగర్‌హౌస్ 12.2, మోండా మార్కెట్ 12.4, చందానగర్ 12.7, షేక్‌పేట 12.8, మాదాపూర్ 12.8, ముషీరాబాద్ 12.9, చాంద్రాయణగుట్ట 13, కూకట్‌పల్లి 13.1, గోల్కొండ 13.2, సఫిల్‌గూడ, హయత్‌నగర్ 13.3, ఉప్పల్ 13.4, మల్లాపూర్ 13.5, ఆదర్శ్‌నగర్ 13.5, తిరుమలగిరి, చర్లపల్లి 13.6 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రంలోనే అతితక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీలు రికార్డయ్యాయి. నిర్మల్ జిల్లా తాండ్రలో 6.3, ఆదిలాబాద్ జిల్లా పోచర 6.4, జైనాథ్ 6.5, అర్లి (టీ) 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్‌లోని బంట్వారం 6.7, సంగారెడ్డిలోని న్యాల్కల్‌లో 6.7, ఎలిమినేడు, రాచలూరు (రంగారెడ్డి) 6.7, సిర్పూర్ యూ (ఆసిఫాబాద్) 6.7, చందనపల్లి (రంగారెడ్డి) 6.7, కోహిర్ (సంగారెడ్డి) 6.7, మర్పల్లి (వికారాబాద్) 6.8, వికారాబాద్ జిల్లాలోని నగరం (టీ), మన్నెగూడలో 6.8, నల్లవెల్లి (సంగారెడ్డి) 6.8, పోతరరెడ్డిపేట (సిద్దిపేట) 6.9, జహీరాబాద్ (సంగారెడ్డి) 6.9, మెనూర్ (కామారెడ్డి) 6.9, రాఘవపేట

# మార్కెట్‌లో ప్రతికూల పవనాలు.. నష్టాల్లో ముగిసిన సూచీలు..



**హైదరాబాద్ :**దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి ముగిశాయి. ప్రపంచ మార్కెట్లలో ప్రతికూల పవనాల నేపథ్యంలో మార్కెట్లు ప్రారంభంలోనే నష్టాల్లో మొదలయ్యా. ఈ వారంలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ రేట్‌ని ప్రకటించనున్నది. ఈ క్రమంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 82,000.31 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 82,116.44 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 81,551.28 పాయింట్ల కనిష్ఠాన్ని తాకింది. చివరకు 384.55 పాయింట్లు పతనమై.. 81,748.57 వద్ద ముగిసింది.నిఫ్టీ 100.05 పాయింట్లు పతనమై.. 24,668.25 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,220 షేర్లు పురోగమించగా.. 1748 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టైటాన్ కంపెనీ, టీసీఎస్, హిందాల్కో ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్, బీపీసీఎల్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, పవర్ గ్రిడ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున పెరిగాయి. సెక్టార్లలో, రియల్టీ ఇండెక్స్ 3శాతం, మీడియా ఇండెక్స్ 1.5 శాతం, పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం లాభపడ్డాయి. ఐటీ, మెటల్, ఆయిల్, గ్యాస్ 0.5 నుంచి ఒకశాతం వరకు పతనమయ్యాయి.

# బీఆర్ఎస్ ఆందోళనలతో.. శాసన మండలి రేపటికి వాయిదా



**హైదరాబాద్ :**తెలంగాణ శాసన మండలి రేపటికి వాయిదా పడింది. లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీల ఆందోళన నేపథ్యంలో సభను వాయిదా వేస్తూ మండలి చైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. పర్యాటక విధానంపై శాసన మండలిలో సోమవారం స్వల్పకాలిక చర్చ జరిగింది. అయితే లగచర్ల రైతులకు బేడీలు వేసిన అంశంపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ సభ్యులు డిమాండ్ చేశారు. చర్చకు అనుమతించాలని ప్లకార్డులు పట్టుకుని నిరసనలు తెలిపారు. జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. అయినప్పటికీ లగచర్ల రైతుల అంశంపై చర్చకు అనుమతి ంచలేదు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ సభ్యుల ఆందోళనల నేపథ్యంలో శాసన మండలిని రేపటికి వాయిదా వేశారు. దీంతో మండలి చైర్మన్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ సభ్యులు ధర్నాకు దిగారు.

# 46 ఏళ్ల తర్వాత తెరుచుకున్న సంభల్ గుడి.. బావిలో దొరికిన మూడు విగ్రహాలు




**సంభల్:** యూపీలోని సంభల్‌లో ఉన్న భస్మ శంకర్ ఆలయంలో మూడు విగ్రహాలను గుర్తించారు. ఆ విగ్రహాలను అక్కడి బావిలో గుర్తించారు. సుమారు 46 ఏళ్ల తర్వాత కొన్ని రోజుల క్రితమే ఆ ఆలయాన్ని తెరిచారు. భస్మ శంకర్ ఆలయాన్ని.. శ్రీ కార్తీక్ మహాదేవ్ ఆలయంగా కూడా పిలుస్తన్నారు. ఈ ఆలయంలో హనుమాన్, శివలింగం కూడా ఉంది.1978 నుంచి ఆ గుడి మూసి ఉన్నది. తాజాగా ఆలయం వద్ద ఉన్న బావిని కూడా రీఓపెన్ చేశారు. గుడిని, బావిని తొవ్వినట్లు జిల్లా మెజిస్ట్రేట్ రాజేందర్ పెన్సియా తెలిపారు. సుమారు 10 నుంచి 12 ఫీట్ల మేర తొవ్వినట్లు వెల్లడించారు. మొదట పార్వతి విగ్రహాన్ని గుర్తించారు. ఆ విగ్రహానికి తల విరిగింది. గణేశుడు, లక్ష్మీ విగ్రహాలను కూడా గుర్తించారు.విగ్రహాలు ఎలా విరిగాయన్న అంశం విచారణ ద్వారా తెలుస్తుందన్నారు. ఆలయం చుట్టు ఆక్రమణ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు తమకు తాము స్వచ్ఛందంగా తొలిగిపోగా, మరికొందర్ని తప్పుకోవాలని రిక్వెస్ట్ చేశారు. ఆలయానికి ప్రాచీన కళను తీసుకువస్తామని సంజీవ్ శర్మ అనే వ్యక్తి తెలిపాడు.బావిలో సుమారు 20 ఫీట్ల లోతులో పార్వతి విగ్రహాన్ని గుర్తించినట్లు సతేంద్ర కుమార్ సింగ్ తెలిపారు. ఇటీవల హింస చోటుచేసుకున్న షాహి జామా మసీదుకు కిలోమీటర్ల దూరంలో భస్మ శంకర్ ఆలయం ఉన్నది. గుడి, గుడిలో బావిపై కార్బన్ డేటింగ్ నిర్వహించాలని హిందువులు కోరుతున్నారు.

# పార్లమెంట్‌లో పాలస్తీనా బ్యాగ్‌తో ప్రియాంక గాంధీ.. బీజేపీ ఎలా స్పందించిందంటే?



**న్యూఢిల్లీ:** పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సోమ వారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాలస్తీనా అని రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజ రయ్యారు. పాలస్తీనా సంఘీభావానికి చిహ్నంగా భావించే పుచ్చకాయ, శాంతి చిహ్నాలు వంటివి ఆ బ్యాగ్‌పై ఉన్నాయి. ప్రియాంక గాంధీ పార్లమెంటు ఆవరణలోఈ బ్యాగ్‌తో దిగిన ఫొటోను కాంగ్రెస్ అధికార ప్రతినిధి షామా మహమ్మద్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. 'ప్రియాంక గాంధీ తీసుకెళ్లిన ప్రత్యేక బ్యాగ్ పాలస్తీనాకు ఆమె మద్దతు, సంఘీభావాన్ని చూపుతోంది. కరుణ, న్యాయం, మానవత్వం పట్ల నిబద్ధతకు సంజ్ఞ. జెనీవా ఒప్పందాన్ని ఎవరూ ఉల్లంఘించలేరని ఆమె స్పష్టం చేశారు' అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.కాగా, గత ఏడాది అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి పాలస్తీనాలోని గాజాలో ఇజ్రాయెల్ సైనిక చర్యలకు వ్యతిరేకంగా ప్రియాంక గాంధీ గళమెత్తారు. ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాలో 'జాతి హత్య'లకు పాల్పడుతున్నదని ఆరోపించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీరును కూడా ఆమె నిందించారు. గత వారం ఢిల్లీలోని పాలస్తీనా రాయబార కార్యాలయం ఛార్జ్ డి అఫైర్స్ అబేద్ ఎల్రాజెగ్ అబు జాజర్‌ను కూడా ఆమె కలిశారు.మరోవైపు ప్రియాంక గాంధీ పార్లమెంట్‌లో పాలస్తీనా బ్యాగ్‌తో కనిపించడంపై బీజేపీ స్పందించింది. 'గాంధీ కుటుంబం ఎప్పుడూ బుజ్జగింపుల సంచిని మోస్తుంది. ఎన్నికల్లో వారి ఓటమికి బుజ్జగింపుల సంచే కారణం' అని బీజేపీ నేత సంబిత్ పాత్ర విమర్శించారు.జేపీ ఎంపీ గులాం అలీ ఖతానా కూడా దీనిపై స్పందించారు. వార్తల్లో నిలిచేందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తుంటారని విమర్శించారు. 'ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించినప్పుడు, వారు అలాంటి చర్యలను ఆశ్రయిస్తారు' అని మీడియాతో అన్నారు.

# హైదరాబాద్ కాంగ్రెస్ సమీక్ష రసాభాస. మంత్రి పదవి కోసం అంజన్ కుమార్ పట్టు..!



**హైదరాబాద్ :**గాంధీభవన్‌లో సోమవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ తెలంగాణ ఇన్ చార్జీ దీపాదాస్ మున్షీ నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా ముగిసింది. సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ వ్యాఖ్యతో దీపాదాస్ మున్షీ సమావేశం నుంచి అర్ధంతరంగా వెళ్లిపోయారు. తన కొడుకు అనిల్ కుమార్ యాదవ్‌కు రాజ్యసభ ఇచ్చినంత మాత్రాన తమ కుటుంబానికి మరో పదవికి ఇవ్వకూడదా? అని అంజన్ కుమార్ యాదవ్ నిలదీశారు. తనకు రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు.2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పార్లమెంటుకు ఎన్నికైన అంజన్ కుమార్ యాదవ్ 2014, నుంచి ఓటమి పాలయ్యారు.

# అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..? అయితే ఈ ఆహారాలను తినడం మరిచిపోకండి..!




**హైదరాబాద్ :** అధిక బరువును తగ్గించుకోవడం ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. బరువు తగ్గాలంటే ఆహారం విషయంలో అనేక మార్పులు చేయాల్సి ఉంటుంది. ఏ ఆహారం పడితే దాన్ని తింటే బరువు తగ్గరు సరికదా, ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది. కనుక అధికంగా బరువు ఉన్నవారు వ్యాయామంతోపాటు తినే ఆహారంలోనూ అనేక మార్పులను చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే బరువు తగ్గుతారు. ఆశించిన ఫలితాలను సాధిస్తారు. ఇక బరువు తగ్గేలా చేసేందుకు పలు ఆహారాలు మనకు ఎంతగానో ఉపయోగపడతాయి. వీటిని తింటే శరీర మెటబాలిజం పెరగడంతోపాటు పోషకాలు కూడా లభిస్తాయి. ఇవి కొవ్వును కరిగించి అధిక బరువును తగ్గేలా చేస్తాయి. బరువు తగ్గేందుకు ఉపయోగపడే ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.క్యారెట్లు, కోడిగుడ్డు..క్యారెట్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అధిక బరువు తగ్గుతారు. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను క్యారెట్లు తగ్గిస్తాయి. రోజూ ఒక క్యారెట్‌ను తింటున్నా లేదా ఒక కప్పు క్యారెట్ జ్యూస్‌ను తాగినా కూడా శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. అలాగే క్యారెట్లలో ఉండే విటమిన్ ఎ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కంటి చూపును మెరుగు పరుస్తుంది. కనుక క్యారెట్లను రోజూ తినాలి. అదేవిధంగా కోడిగుడ్డును రోజుకు ఒకటి ఆహారంలో భాగం చేసుకుంటే అధిక బరువు తగ్గుతారని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కోడిగుడ్లలో ఉండే విటమిన్ బి12 కొవ్వును కరిగించడంలో సహాయ పడుతుంది. రోజుకు ఒక ఉడకబెట్టిన కోడిగుడ్డును తింటే ప్రయోజనం ఉంటుంది.పసుపు..రోజువారి ఆహారంలో పసుపును చేర్చుకోవడం వల్ల అధిక బరువు తగ్గుతారు. రాత్రి పూట కొవ్వు తీసిన గోరు వెచ్చని పాలలో కాస్త పసుపు కలిపి రోజూ తాగుతుండాలి. పసుపులో సహజ సిద్ధమైన యాంటీ ఇన్‌ఫ్లామేటర గుణాలు ఉంటాయి. దీంతో శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గిపోతాయి. పసుపును రాత్రి పూట తీసుకుంటే శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో మనం నిద్రలో ఉన్నా కూడా మన శరీరం కొవ్వును కరిగిస్తుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. అలాగే పసుపు గుండెకు కూడా మేలు చేస్తుంది. బీపీని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాబట్టి పసుపు కలిపిన పాలను రోజూ తాగుతుండ ాలి.కరివేపాకులు, ఆవనూనె..అధిక బరువు తగ్గించడంలో కరివేపాకులు కూడా అద్భుతంగా పనిచేస్తాయి. రోజూ ఉదయం గుప్పెడు కరివేపాకులను నేరుగా అలాగే తింటుండాలి. లేదా కరివేపాకులతో తయారు చేసే టీని కూడా తాగవచ్చు. కరివేపాకులను తినడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ కరిగి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కరివేపాకును తినడం వల్ల జుట్టు సమస్యలు కూడా ఉండవు. జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరుగుతుంది. అలాగే బరువును తగ్గించడంలో ఆవనూనె అద్భుతంగా పనిచేస్తుంది. వారంలో కనీసం 2 సార్లు ఆవనూనెతో శరీరాన్ని మర్దనా చేయాలి. తరువాత గంట సేపు ఉండి స్నానం చేయాలి. ఇలా చేస్తుంటే శరీరంలో పేరుకుపోయిన ఎంతటి మొండి కొవ్వు అయినా సరే కరిగిపోతుంది. అధిక బరువు తగ్గుతారు.క్యాబేజీ, మొలకెత్తిన పెసలు..క్యాబేజీని తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా కూడా కొవ్వును కరిగించుకోవచ్చు. అధిక బరువు తగ్గుతారు. క్యాబేజీలో యాంటీ ఆక్సిడెంట్లు, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలోని నొప్పులు, వాపులు తగ్గుతాయి. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే థైరాయిడ్ సమస్య ఉన్నవారు మాత్రం డాక్టర్ సూచన మేరకు క్యాబేజీని తినడం మంచిది. అదేవిధంగా మొలకెత్తిన పెసలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కూడా బరువును తగ్గించుకోవచ్చు. ఇవి శరీరంలోని కొవ్వును కడిగేసినట్లు క్లీన్ చేస్తాయి. మొలకలను రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తింటుండాలి. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహా యం చేస్తుంది. ఇలా పలు రకాల తగ్గించుకోవచ్చు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు లండన్ ఎన్నారైలు



**హైదరాబాద్ :**ఎన్నారై బీఆర్ఎస్ యూకే నూతన కార్యవర్గ ఆత్మీయ సమ్మేళనం ఈస్ట్ లండన్‌లో జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎన్నారై వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం, కార్యదర్శి సురేశ్ గోపతి ఆధ్వర్యంలో లండన్‌లో నివాసం ఉంటున్న ఉదయ్ కూరపాటి (వరంగల్), దీపక్ అప్పాని(హైదరాబాద్) సహా పలువురు ఎన్నారైలు గులాబీ కండువా కప్పుకున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఉదయ్ కూరపాటి, దీపక్ అప్పాని సహా బీఆర్ఎస్‌లో చేరిన పలువురు ఎన్నారైలు అన్నారు. తెలంగాణలో సంవత్సర కాలంగా జరిగిన విధ్వంసం చూసి చాలా బాధపడుతున్నామని తెలిపారు. ప్రపంచంతో పోటీపడి కేసీఆర్, కేటీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో చేరామని చెప్పారు.కమ్యూనిటీ అఫైర్స్ చైర్‌పర్సన్ రమేశ్ ఎసెంపల్లి, అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్ గణేశ్ కుప్పలా మాట్లాడుతూ .. ఎన్నారైలంతా కేసీఆర్ వెంట ఉండాల్సిన సమయం వచ్చిందన్నారు. మరో ఉద్యమానికి మనమంతా సిద్ధంగా ఉండి, విధ్వంసమవుతున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న కాంగ్రెస్ అరాచక పాలన గురించి వివరించారు. ప్రవాస సంఘాల మద్దతు కూడా బీఆర్ఎస్‌కు ఉండాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా ఎన్నారై బీఆర్ఎస్ యూకేకు అన్ని ప్రవాస తెలంగాణ సంఘాలు అండగా ఉన్నట్లుగానే.. రాబోయే రోజుల్లో సైతం అలాగే ఉంటూ అన్ని కారర్యక్రమాలను విజయవంతం చేసుకుందామని సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ రావు కటికనేని కోరారు.ఈ సమావేశంలో ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం, ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, కార్యవర్గసభ్యులు, టీడీఎఫ్ యూకే నాయకులు కమల్ ఓరుగంటి, శ్రవణ్ ఉప్పల, శశి, నగేశ్.. జాగృతి యూకే నాయ రెస్టారెంట్ అధినేత పాల్గొన్నారు.

# లగచర్ల రైతుకు బేడీలపై చర్చకు బీఆర్ఎస్ పట్టు.. శాసనసభ రేపటికి వాయిదా



**హైదరాబాద్ :**లగచర్ల అంశంపై శాసనసభలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబ ట్టింది. పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విష యంలో చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. చర్చకు అనుమతించాలని ప్లకార్డులు పట్టుకుని నిరస నలు తెలిపారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినా దాలు చేశారు. విపక్ష సభ్యుల ఆందోళనతో శాసన సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ రేపటికి వాయిదా వేశారు.లగచర్ల అంశంపై చర్చ చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనలతో అసెంబ్లీ దద్దరిల్లింది. లగచర్ల రైతులకు బేడీలు వేయడంపై శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. రైతులకు బేడీలు వేసిన ఫొటోలతో కూడిన ప్లకార్డులతో నిరసనలు తెలిపారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. రైతులకు బేడీలు వేస్తారా సిగ్గు సిగ్గు అంటూ విమర్శించారు. బీఆర్ఎస్ ఆందోళనతో శాసన లాబీలో భారీగా మార్షల్స్ మోహరించారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బలవంతంగా బయటకు పంపించేందుకు యత్నించారు. అయినప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గలేదు. పర్యాటక శాఖపై కాకుండా లగచర్ల రైతుల బేడీల విషయంలో చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల అంశంపై ఎందుకు చర్చ చేపట్టడం లేదని ప్రశ్నించారు. లగ చర్ల అంశంపై చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సుముఖంగా లేకపోవడంతో సభను రేపటికి వాయిదా వేశారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళన చేపట్టారు. లగచర్ల రైతులకు బేడీల విషయంలో చర్చ చేపట్టాలని ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం దిగారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ప్రివిలేజ్ మోషన్

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ తన నివేదికలో స్పష్టం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. అందుకే సభాహక్కుల నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు.బీఆర్ఎస్ అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని ఇటీవల "హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరిట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక నిరూపించిందని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని తెలిపారు.రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించారని తెలిపారు. కావున తెలంగాణ వివరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చలికాలంలో బోన్ సూప్ తాగితే ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు..!

**హైదరాబాద్ :**చలికాలంలో సహజంగానే మనం మన శరీరాన్ని వెచ్చగా ఉంచుకునేందుకు ప్రయత్నిస్తుంటాం. అందుకు గాను అనేక మార్గాలను అనుసరిస్తుంటాం. అలాగే డైట్‌లోనూ అనేక మార్పులు చేసుకుంటాం. మనం తీసుకునే కొన్ని రకాల ఆహారాలు మన శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు ఎంతగానో దోహదపడతాయి. ఇక చలికాలంలో చాలా మంది వేడిగా ఉండే ఆహారాలను తింటుంటారు. ముఖ్యంగా కారం, మసాలాలు, ఘాటుగా ఉండే పదార్థాలను తింటారు. దీంతో కఫం కరిగిపోతుంది. అలాగే రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపమనం లభిస్తుంది. అయితే చలికాలంలో కచ్చితంగా బోన్ సూప్‌ను తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. చలికాలంలో బోన్ సూప్ తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి.
చర్మం ఆరోగ్యంగా ఉంటుంది..పోషకాలతో నిండిన ఆరోగ్యవంతమైన ఆహారంగా బోన్ సూప్‌ను చెప్పవచ్చు. ఈ సూప్‌తో అనేక ప్రయోజనాలు కలుగుతాయి. మటన్ బోన్స్‌ను బాగా ఉడికించి ఆ సూప్‌ను తాగుతంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఎముకలు, మజ్జ, టెండాన్లు, చర్మం, లిగమెంట్లను ఎక్కువ సమయం పాటు ఉడికించడం వల్ల వాటిలోని పోషకాలు బయటకు వస్తాయి. అలాంటి సూప్‌ను తాగితే



మనకు పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా బోన్ సూప్‌లో గ్లైసీన్, ఆర్జినీన్, ప్రోలీన్ తదితర అమైనో యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్, గ్లూకోజమైన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఆరోగ్యకరమైన కణజాల నిర్మాణానికి సహాయ పడతాయి. బోన్ సూప్‌లో కొల్లాజెన్ అనే ప్రోటీన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా చలికాలంలో చర్మం పగలకుండా చూస్తుంది.జీర్ణ సమస్యలకు..అజీర్తి, విరేచనాలు, మలబద్దకం వంటి సమస్యలు ఉన్నవారు బోన్‌సూప్‌ను తాగితే మంచిది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే బోన్‌సూప్‌లో ఉండే కొల్లాజెన్ చర్మ కణజాలం తయారీకి ఉపయోగపడుతుంది. దీంతో చర్మం నిగారింపును సొంతం చేసుకుంటుంది. అలాగే సాగే గుణం పెరిగి యవ్వనంగా కనిపిస్తారు. బోన్‌సూప్‌ను తాగడం వల్ల ఎముకల ఆరోగ్యానికి అవసరం అయిన పోషకాలు లభిస్తాయి. దీంతో ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. ఇమ్యూనిటీకి..కండర పటుత్వంలో కీలకపాత్రను పోషించే అమైనో యాసిడ్ గ్లైసీన్. కణాల్లోకి శక్తిని ప్రవహింపచేసే కండరాలకు శక్తిని ఇచ్చే ఈ పోషకం తగ్గితే కండరాలు క్షీణించి, కండర నష్టం కూడా జరుగుతుంది. కాబట్టి ఈ అమైనో యాసిడ్ పుష్కలంగా లభించే బోన్ సూప్ తీసుకోవడం వల్ల కండరాలను బలపరుచుకోవచ్చు. యాంటీ ఆక్సిడెంట్ గ్లూటాథియోన్ శరీరంలోని విషాలను సమర్థంగా హరించే డిటాక్సిఫయింగ్ ఏజెంట్. ఈ యాంటీ ఆక్సిడెంట్ బోన్ సూప్‌లో లభిస్తుంది. ఈ సూప్‌తో పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఫలితంగా ఇమ్యూనిటీ మరింత బలపడుతుంది.బోన్ సూప్‌లోని అమైనో యాసిడ్లు ఇన్హిబిటరీ న్యూరోట్రాన్స్‌మిటర్లలా పనిచేస్తాయి. ఇవి నిద్రకు, స్పష్టమైన ఆలోచించగలిగే, నిర్ణయాలు తీసుకోగలిగే సామర్థ్యానికి, జ్ఞాపకశక్తికి తోడ్పడే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయి. ఇలా ఎముకల సూప్ మనకు ఎంతగానో మేలు చేస్తుంది.

# మహాత్మా గాంధీ వర్సిటీలో పార్ట్ టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు


**హైదరాబాద్ :**నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి పార్ట్ టైమ్, గెస్ట్ ఫ్యాకల్టీ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఎం.ఎ(సైకాలజీ), ఎం.ఎ(ఎకనామిక్స్), ఎం.ఎ(ఇంగ్లీష్), ఎం.ఎ (హిస్టరీ, టూరిజం), బి.టెక్. (సి.ఎస్.ఇ), ఎం.బి.ఎ. ప్రోగ్రామ్‌లకు పార్ట్‌టైమ్/గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. ఇతర విశ్వవిద్యాలయాల నుంచి రిటైర్డ్ ప్రొఫెసర్లను ఎం.ఎ (సైకాలజీ), ఎం.ఎ (హిస్టరీ&టూరిజం), ఎం.ఎస్సీ (వృక్షశాస్త్రం) ప్రోగ్రామ్‌లకు అనుబంధ ప్రొఫెసర్ల నియామకానికి ఆహ్వానిస్తోంది.అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 28వ తేదీలోగా ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి చేసిన దరఖాస్తును, స్వీయ ధృవీకరణ సర్టిఫికెట్లతో కలిపి "రిజిస్ట్రార్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎల్లారెడ్డిగూడెం, నల్గొండ-508 254" అడ్రస్ కు పంపాలి.ముఖ్యంశాలుదరఖాస్తులను 14.12.2024 నుంచి 28.12.2024 సాయంత్రం 4.30 గంటల వరకు ఎంజీయూ కార్యాలయంలో




సమర్పించవచ్చు.దరఖాస్తులను ప్రతి పేజీకి నంబర్ వేసి సరిగ్గా సీల్ చేయాలి.ప్రతి విభాగానికి వేర్వేరుగా దరఖాస్తులను సమర్పించాలి.
అసంపూర్ణ దరఖాస్తులు, తాజా ఫోటోగ్రాఫ్, సంతకం మొదలైనవి లేకుండా, చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను తిరస్కరిస్తారు. దరఖాస్తు ఫార్మాట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విద్యా అర్హతలకు తగిన వెయిటేజ్ ఇస్తారు.పార్ట్-టైమ్/ గెస్ట్ ఫ్యాకల్టీకి ఎంజీయూ నిబంధనల ప్రకారం వేతనం చెల్లిస్తారు.పోస్టుల వివరాలు:ఎంఏ సైకాలజీ- 03 పోస్టులుఎంఏ ఎకనామిక్స్- 01 పోస్టుఎంఏ ఇంగ్లిష్- 02 పోస్టులుఎంఏ హిస్టరీ అండ్ టూరిజం- 01 పోస్టుబీటెక్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్- 03 పోస్టులుఎంబీఏ (జనరల్)- 01 పోస్టుఎంబీఏ (టీటీఎం)- 02 పోస్టులుఎంబీఏ (ఇంటిగ్రేటెడ్)- 01 పోస్టు మొత్తం పోస్టులు- 14.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, నెట్/ సెట్/ స్లెట్ లేదా పీహెచ్‌డీ అర్హత కలిగి ఉండాలి. విద్యార్హతతో సాధించిన మార్కులు, ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారు.

# కొత్తగా 10 లక్షల రేషన్ కార్డులు.. 31 లక్షల మందికి ప్రయోజనం.. కీలక ప్రకటన చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ :**ప్రభుత్వ అంచనా ప్రకారం.. కొత్తగా పది లక్షల కొత్త రేషన్ కార్డుల మంజూరు ఉండవచ్చని.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. తద్వారా 31 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. కొత్త రేషన్ కార్డుల మంజూరికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేను కూడా ఆధారం చేసుకుంటామన్నారు. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరీతో.. ప్రభుత్వంపై అదనంగా రూ.956 కోట్ల భారం పడుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను జారీ చెయ్యబోతున్నట్లు ఉత్తమ్ వెల్లడించారు ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అదనపు పేర్ల నమోదుకు.. మీ సేవ కేంద్రం ద్వారా గడిచిన పదేళ్లుగా వచ్చిన 18 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ ఉపసంఘం నియమించారని చెప్పారు. తనను ఛైర్మన్‌గా, సహచర మంత్రులు దామోదర రాజనరసింహా, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు సభ్యులుగా ఉన్నారని వెల్లడించారు. ఈ ఉప సంఘం పలుమార్లు సమావేశమై.. సిఫారసులను కేబినెట్ ఆమోదం కోసం పంపించినట్లు తెలిపారు.తెల్ల రేషన్ కార్డుల




మంజూరు ప్రక్రియలో సుప్రీంకోర్టుకు సక్సేనా కమిటీ సమర్పించిన సిఫారసులను పరిగణనలోకి తీసుకున్నట్లు ఉత్తమ్ చెప్పారు. అంతే గాకుండా రాష్ట్రంలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల నుండి సేకరించిన సూచనలను కూడా మంత్రివర్గ ఉప సంఘం పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. వీటన్నింటినీ అధ్యయనం చేసిన ఉపసంఘం.. కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరికి అర్హత ప్రమాణాలు నిర్ణయిస్తూ చేసిన సిఫారసులు.. కేబినెట్ ముందుంచినట్లు ఆయన వివరించారు.రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌక ధరల దుకాణాల డీలర్ల భర్తీ ప్రక్రియను చేపడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కొత్తగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీలతో పాటు తాండాలలో కూడా చౌక ధరల దుకాణాల ఏర్పాటు చేస్తామన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న దొడ్డ రకం బియ్యాన్ని ప్రజలెవ్వరు వినియోగించక పోవడంతో.. దారి మళ్ళుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే తెల్ల రేషన్ కార్డు దారులందరికి ఇకపై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో.. 91 లక్షల 68 వేల 231 రేషన్ కార్డులు ఉండేవన్నారు. మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.38 కోట్లని ఆయన సభకు వివరించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఇక్కడి నుండి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లారు.. 2 లక్షల 46 వేల 324 రేషన్ కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ ఏర్పడ్డాక 2.7 కోట్ల లబ్ధిదారులకు గాను మొత్తం 89 లక్షల 21 వేల 907 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయన్నారు.

# 40 శాతానికి పైగా రిటర్న్స్ అందించిన ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఇవే..!

**హైదరాబాద్ :** ప్రతి ఒక్కరూ తమ కుటుంబం, పిల్లల అవసరాల కోసం తమ ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేస్తుంటారు. అలా పొదుపు చేసిన మొత్తం వేర్వేరు పెట్టుబడి, మదుపు పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తారు. ప్రత్యేకించి పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, అదేవిధంగా పిల్లల పెండ్లిండ్ల కోసం ఈ పెట్టుబడులు కొనసాగుతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ మార్కెట్లు, బంగారం కొనుగోళ్లు, రియల్టీ రంగంలో పెట్టుబడులు పెడుతుంటారు. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్





ప్లాన్ (ఎస్‌ఐపీ) కింద ప్రతి నెలా క్రమం తప్పకుండా మదుపు చేస్తే గడువు ముగిసే నాటికి మంచి రిటర్న్స్ ఇస్తాయి. 2024లో సుమారు 10 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఎస్ఐపీ పెట్టుబడులపై 40 శాతానికి పైగా రిటర్న్స్ అందించాయి. 150కి పైగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ 20 శాతానికి పైగా రిటర్న్స్ అందించాయి. ఈ ఏడాది కాలంలో ఇన్వెస్టర్లు 268 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడులు పెట్టారు.మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్స్‌లో నాలుగు టాప్ స్కీమ్స్ దక్కించుకున్నాయి.

## అమిత్ షా పెద్ద వాషింగ్ మెషిన్ కొన్నడు.. అందులోకి ఎవరెళ్లినా పరిశుద్ధులైతరు : ఖర్గే




**హైదరాబాద్ :**కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సెటైర్లు వేశారు. రాజ్యసభ వేదికగా ఆయన అమిత్ షాపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంట్‌లో రాజ్యాంగం ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఈ నెల 13, 14 తేదీల్లో లోక్‌సభలో చర్చ పూర్తయ్యింది.ఇవాళ, రేపు రాజ్యసభలో చర్చ జరుగుతుంది. ఇవాళ ఈ చర్చలో పాల్గొన్న మల్లికార్జున్ ఖర్గే.. బీజేపీ తీరును, ఆ పార్టీ ముఖ్య నేతల తీరును తప్పుబట్టారు. ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న నాయకులపై అవినీతి ముద్రవేసి, వాళ్లు బీజేపీలో చేరగానే నీతిమంతులుగా బీజేపీ చెబుతుండటాన్ని ఖర్గే హేళన చేశారు. బీజేపీలో చేరగానే అవినీతిపరులు నీతిమంతులుగా మారుతారని ఎద్దేవా చేశారు.'అమిత్ షా ఒక పెద్ద వాషింగ్ మెషిన్ కొన్నాడు. ఆ వాషింగ్ మెషిన్‌లోకి ఎవరు వెళ్లినా పూర్తిగా పరిశుద్ధమై బయటికి వస్తారు' అని ఖర్గే వ్యాఖ్యానించారు. 'మిమ్మల్ని కేవలం ఒక రాష్ట్రమో, ప్రాంతమో ఓటేయలేదు. మీరు ఇతర ప్రాంతాలపై ప్రతీకారం తీర్చుకోవడం తగదు' అని హితవు పలికారు. ప్రధాని మోదీ ఎన్నికలు ఎక్కడుంటే అక్కడికే వెళ్తారు. కానీ మణిపూర్‌కు వెళ్లరెందుకు. మాత్రం అతను ఇష్టపడటం లేదు' అని విమర్శించారు.రాహుల్‌గాంధీ మణిపూర్‌కు వెళ్లారని, అంతేగాక అక్కడ యాత్ర చేశారని మల్లికార్జున్ ఖర్గే గుర్తుచేశారు. ప్రధానికి కావాల్సినంత భద్రత ఉంటుందని, అయినా ప్రధాని మాత్రం మణిపూర్‌కు వెళ్లెందుకు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇన్నిరోజులవుతున్నా మణిపూర్‌లో పరిస్థితి మీరు ఎందుకు చక్కదిద్దడం లేదని ప్రభుత్వాన్ని ఖర్గే ప్రశ్నించారు.

## ట్రాక్టర్లపై ర్యాలీగా శంభూ బార్డర్‌కు రైతులు..



**హైదరాబాద్ :**కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చా లంటూ రైతులు చేపట్టిన ఆందోళన కొనసా గుతోంది. పంజాబ్-హర్యానా మధ్యనున్న శంభూ బార్డర్‌లో రైతులు తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా భద్రతా బలగాలు అడ్డుకుంటుండటంతో.. వారు అక్కడే మకాం వేసి ఆందోళన చేస్తున్నారు. ఇవాళ పంజాబ్ నుంచి రైతులు ర్యాలీగా ట్రాక్టర్లపై శంభూ బార్డర్‌కు బయలుదేరారు.ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు శంభూ బార్డర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశాయి. రైతులు ఢిల్లీ లోపలికి ప్రవేశించకుండా బారికేడ్లను మరింత పెంచారు. పంటకు కనీస మద్దతు ధర సహా పలు డిమాండ్ల పరిష్కారం కోసం రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నారు. కానీ కేంద్ర సర్కారు మాత్రం వారి ఆందోళనను పట్టించుకోవడం లేదు. పైగా పోలీసులతో వారిపై దాడి చేయిస్తోంది. కాగా, కేంద్రం తీరుకు నిరసనగా ఈ నెల 18న పంజాబ్‌లో రైల్‌రోకో నిర్వహించనున్నట్లు రైతులు ఇప్పటికే హెచ్చరించారు.

## కోచింగ్ సెంటర్‌లో పొగలు.. స్పృహతప్పిన పలువురు విద్యార్థులు

**జైపూర్:** పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే కోచింగ్ సెంటర్‌లో పొగలు వ్యాపించాయి. దీంతో ఊపిరాడక కొంత మంది విద్యార్థులు స్పృహతప్పి పడిపోయారు. వారిని వెంటనే హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. స్పందించిన అధికారులు ఆ కోచింగ్ సెంటర్‌కు సీల్ వేశారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి గోపాల్‌పూర్‌లోని ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్‌లో పొగలు వ్యాపించాయి. ఆ ప్రాంగణంలోని తలుపులు, కిటికీలు మూసి ఉన్నాయి. దీంతో పొగలకు ఊపిరాడక సుమారు 12 మంది విద్యార్థులు స్పృహతప్పి



పడిపోయారు. వారిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి సీరియస్‌గా ఉన్న ఇద్దరికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.కాగా, ఆ సమయంలో కోచింగ్ సెంటర్‌లో సుమారు 350 మంది విద్యార్థులున్నారు. ఈ సంఘటనపై విద్యార్థులు భయాందోళన చెందారు. వారంతా ఆ కోచింగ్ సెంటర్ నుంచి బయటకు పరుగులు తీశారు. రోడ్డుపై గుమిగూడారు. ఈ విషయం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. విష వాయువులుగా భావిస్తున్న పొగలు ఎక్కడి నుంచి వచ్చాయి అన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ పక్కనే ఉన్న ఇంట్లోని వంటగది నుంచి గ్యాస్ లీక్ కావడం లేదా సమీపంలోని డ్రైనేజీ నుంచి విష వాయువులు వెలువడి ఉంటాయని అనుమానిస్తున్నారు.మరోవైపు సోమవారం ఉదయం ఉత్కర్ష్ కోచింగ్ సెంటర్ వద్ద విద్యార్థులు, పేరెంట్స్ నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో ఆ కోచింగ్ సెంటర్ ఉన్న భవనాన్ని జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సీజ్ చేశారు. సమీపంలోని పేయింగ్ గెస్ట్‌కు కూడా సీల్ వేశారు. విష వాయువుల వ్యాప్తిపై విచారణ పూర్తయ్యే వరకు ఈ రెండు భవనాలు సీజ్‌లో ఉంటాయని అధికారులు తెలిపారు.

## బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికలు అప్పుడే.. కీలక ప్రకటన చేసిన తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్



**హైదరాబాద్ :**బంగ్లాదేశ్ ఎన్నికలపై తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది చివర్లో లేదంటే 2026లో ఎన్నికలు జరగనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు స్టేట్ టెలివిజన్‌తో మాట్లాడుతూ ఆయన ఈ ప్రకటన చేశారు.బంగ్లాదేశ్‌లో ఈ ఏడాది జనవరిలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో అవామీ లీగ్ పార్టీ ఘన విజయం సాధించింది. ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఈ ఎన్నికల్లో పాల్గొనలేదు. దీంతో బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తె షేక్ హసీనా సునాయాసంగా నాలుగోసారి ప్రధాని పీఠాన్ని చేజిక్కించుకున్నారు. ప్రధాని షేక్ హసీనా ఎన్నికలను జరిపిన తీరుపై అంతర్జాతీయంగా విమర్శలు కూడా వచ్చాయి. అయితే, హసీనా ప్రభుత్వం ఎన్నో రోజులు అధికారంలో నిలవలేదు.రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో హసీనా ప్రభుత్వం కూలిపోయింది. ప్రధాని పదవికి హసీనా రాజీనామా చేసి దేశం విడిచి పారిపోయారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఆమె రాజీనామాతో బంగ్లాలో మహమ్మద్ యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడిన విషయం తెలిసిందే. దీంతో తదుపరి సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు ఉంటాయా అని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలోనే యూనస్ కీలక ప్రకటన చేశారు. 2025 చివర్లో గానీ, 2026 ఆరంభంలో గానీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## డ్రగ్స్ నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది..
# కేపీ వివేకానంద ఆగ్రహం



**హైదరాబాద్ :**కల్లు గీత వృత్తిని నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటున్నాయని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. గీత కార్మికులపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేపీ వివేకానంద మాట్లాడుతూ.. డ్రగ్స్ నియంత్రణ, నివారణపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.
గ్రామగ్రామాన గల్లీగల్లీలో బెల్ట్ షాపుల బెడద ఎక్కువైందని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తెలిపారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిందని ఆయన గుర్తుచేశారు. కానీ బెల్ట్ షాపుల పేరిట గీత కార్మికుల ఇండ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. గీత కార్మికులపై అక్రమ కేసులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కల్లు గీత వృత్తిని నిర్వీర్యం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉన్నాయని విమర్శించారు. కిల్లీ బడ్డీల్లో కూడా డ్రగ్స్, గంజాయి దొరుకుతోందని కేపీ వివేకానంద తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ, నివారణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. బెల్ట్ షాపుల నియంత్రణకు, గీత కార్మికుల వృత్తిని కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు వెంటాడుతూనే ఉంటామని తెలిపారు.

## తెలంగాణలో భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు.. 3 రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ!

**హైదరాబాద్ :**తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. సాధారణం కంటే దాదాపు 8 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రతలు వమోదవుతున్నాయి. దీంతో ఉదయం 9 లోపు, సాయంత్రం 5 గంటల తర్వాత బయటకు రావాలంటే ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరో మూడు రోజులు చలి తీవ్రత ఎక్కువగా ఉండొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సాధారణం కంటే 8.1 డిగ్రీల ఉష్ణోగ్రత పడిపోయి 4.7 డిగ్రీలు నమోదైంది. అన్ని జిల్లాల్లో 2 నుంచి 8 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు పడిపోయాయి. కుమురం భీం, ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి జిల్లాల్లో 10 డిగ్రీల్లోపు ఉష్ణోగ్రతలు ఉంటున్నాయి. జిల్లాల్లో..ఆదిలాబాద్ జిల్లా బేలాలో 6.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. పోచరలో 6.4, జైనథ్‌లో 6.5, అర్లి(టి)లో 6.6, చాప్రాల్ 6.6, సంగారెడ్డి జిల్లా సత్వార్ 6.6, వికారాబాద్ జిల్లా బంట్వారంలో 6.7, సంగారెడ్డి జిల్లా న్యాల్కల్‌లో 6.7, రంగారెడ్డి జిల్లా ఎలిమినేడులో 6.7, ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 6.7, రంగారెడ్డి జిల్లా చందనవల్లిలో 6.7, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6.7, వికారాబాద్ జిల్లా మర్పల్లిలో 6.8, డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో..రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పలు ప్రాంతాల్లో 10 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మౌలాలి, హెచ్‌సీయూ ప్రాంతాల్లో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, బీహెచ్ఈఎల్‌లో 7.4, రాజేంద్రనగర్‌లో 8.2 డిగ్రీలు, గచ్చిబౌలి 9.3, వెస్ట్ మారేడ్‌పల్లిలో 9.9, కుత్బుల్లాపూర్ 10.2, మచ్చబొల్లారంలో 10.2, శివరాంపల్లిలో 10.3, జీడిమెట్ల 11.4, బాలానగర్ 11.5, పటాన్‌చెరు 11.7, షాపూర్ నగర్ 11.7, లింగంపల్లి 11.8, బోయిన్‌పల్లి 11.9, బేగంపేట 12, ఆసిఫ్‌నగర్ 12 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పిల్లలు జాగ్రత్త..చల్లటి వాతావరణం ఉండే శీతాకాలంలో ఇన్ఫెక్షన్లు, సీజనల్ వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పిల్లలపై వీటి ప్రభావం ఎక్కువగా పడే అవకాశం అధికం. ఈ కాలంలో చిన్నారులకు జలుబు, దగ్గు, జర్వం లాంటివి వచ్చే రిస్క్ ఎక్కువా ఉంటుంది. అందుకే పిల్లలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా చలికాలంలో పెద్దలు వారి పట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ఎట్టి వహించకూడదు.



## వికారాబాద్‌లో విషాదం, ఆధార్ కార్డు లేదని 108లో వైద్యం నిరాకరణ, పాముకాటుతో బాలిక మృతి

**హైదరాబాద్ :**పాముకాటుతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాలికకు వైద్యం అందించకుండా 108 సిబ్బంది నిర్లక్ష్యంగా ప్రవర్తించడంతో పరిస్థితి వికటించి బాలిక ప్రాణాలు కోల్పయిన ఘటన వికారాబాద్‌లో జరిగింది. రాత్రి సమయంలో చీకట్లో పాముకాటుకు గురైన బాలికను ఆధార్ కార్డు లేదనే కారణంతో ఆస్పత్రికి తీసుకెళ్లడానికి నిరాకరించడంతో ప్రాణాలు కోల్పోయింది. వికారాబాద్ జిల్లాలోని తాండూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. 108 సిబ్బంది వ్యవహరించిన తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.
వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలం నందారంలో సంచార జీవనం గడిపే కుటుంబంలో బాలికతో పాటు ఆమె తల్లి బిక్షాటన, కూలీ పనులతో జీవనం సాగించే వారు. 17ఏళ్ల సంగీత , దివ్యాంగురాలైన ఆమె తల్లి రంగమ్మలు భిక్షాటనతో పాటు గ్రామంలో కూలీ పనులు చేసుకునే జీవించే వారు. నిరాశ్రయులైన వీరు ప్రస్తుతం గ్రామంలోని ఓ పాత భవనంలో తలదాచుకుంటున్నారు. శనివారం రాత్రి 10 గంటలకు భోజనం చేసిన తర్వాత పాత భవనంలో గోడ మీద చెయ్యి పెట్టడంతో అక్కడే ఉన్న సంగీతను కాటు వేసింది.



పాముకాటు వేయడంతో బాలిక కేకలు వేస్తూ తల్లికి చెప్పడంతో చుట్టుపక్కల వారి సాయంతో 108కి సమాచారమిచ్చారు. స్థానికులు ఫోన్ చేసిన అరగంట తర్వాత 10.30 గంటలకు అంబులెన్స్ వచ్చింది. తల్లితో పాటు పాము కాటుకు గురైన సంగీతను కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలిక పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనతో తాండూరు ఆసుపత్రికి తరలించారు. అందుబాటులో ఉన్న మందులతో వైద్యులు చికిత్స చేసినా బాలిక ఆరోగ్య పరిస్థితి మారలేదు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో సంగీత తల్లి రంగమ్మ స్థానికుల సహాయంతో మరోసారి 108 అంబులెన్సు సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అర్ధరాత్రి దాటిన తర్వాత తాండూరు ఆస్పత్రికి 108 వాహనం చేరుకుంది. అయితే హైదరాబాద్ ప్రభుత్వాసుపత్రుల్లో ఆధార్ కార్డు లేని వారిని చేర్చుకోరని 108 సిబ్బంది ఆమెకు చెప్పారు. పాముకాటుకు గురైన తర్వాత తమతో పాటు ఏమి తెచ్చుకోలేదని చెప్పడంతో ఆధార్ కార్డు ఉంటేనే అంబులెన్సులో తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

## హుజూరాబాద్ లో స్కూల్ బస్సు దగ్ధం...తృటిలో తప్పిన పెను ప్రమాదం



**హైదరాబాద్ :**వందలాది మంది పిల్లలు... నిత్యం రద్దీగా ఉండే మాంటిస్సోరీ ప్రైవేట్ పాఠశాల. ఆదివారం సెలవు కావడంతో పిల్లలు ఎవరు లేరు. కానీ అనూహ్యంగా స్కూల్ ఆవరణలో పార్కింగ్ చేసిన బస్సులో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగతో ఉవ్వెత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలు ఆర్పేలోగా బస్సు కాలిపోయింది. ఆ సమయంలో పిల్లలు లేకపోవడం తృటిలో పెను ప్రమాదం తప్పింది. చుట్టుపక్కల ఇళ్ళకు, మిగతా బస్సులకు మంటలు విస్తరించకుండా స్థానికులు ఫైర్ సిబ్బంది చర్యలు చేపట్టారు. మంటలు అదుపులోకి రావడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. నిప్పంటించింది బాలుడేనా ?అగ్ని ప్రమాదంతో బస్సు అవుతున్నాయి.

# పిల్లలు పుట్టకుండా మావోయిస్టులు ఆపరేషన్ చేయించుకుంటారా?



**హైదరాబాద్ :**మావోయిస్టులను పూర్తిగా ఏరివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గట్టిగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వారిని జనజీవన స్రవంతిలోకి ఆహ్వానిస్తున్నాయి. వారికి జీవనోపాధి కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాయి. ఆయుధాలను వదిలి అజ్ఞాతం వీడిలాని విజ్ఞప్తి చేస్తున్నాయి. అయినా అడవుల్లోనే ఉండి ఉద్యమం చేసేవారికి వార్నింగ్ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఓ అంశం ఆసక్తికరంగా మారింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదివారం జగదల్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అస్సాం రాష్ట్రాలకు చెందిన మాజీ మావోయిస్టులతో కాసేపు మాట్లాడారు. ఈ సమయంలో.. తెలంగాణకు చెందిన ఓ మాజీ మావోయిస్టు అమిత్ షాకు ఆసక్తికరమైన విషయం చెప్పారు. 'సీనియర్ మావోయిస్టు నేతల ఆదేశాల మేరకు పెళ్లికి ముందు తాను పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చింది. జనజీవన స్రవంతిలో కలిశాక తిరిగి దానికి విరుగుడు శస్త్రచికిత్స చేయించుకున్నా. ప్రస్తుతం ఓ బాబు ఉన్నాడు. పిల్లలు పుడితే ఉద్యమంపై అంతగా దృష్టిపెట్టరన్న ఉద్దేశంతో.. మావోయిస్టు నేతలు తమ దళ సభ్యులకు అలా ఆపరేషన్లు చేయిస్తుంటారు' అని మాజీ మావోయిస్టు అమిత్ షాకు చెప్పారు. మాజీ మావోయిస్టులతో మాట్లాడటం తనకు చాలా సంతోషంగా ఉందని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఉద్యమాన్ని వీడి లొంగిపోయేలా మాజీ సహచరులకు సందేశం పంపించాలని వారికి సూచించారు. లేనిపక్షంలో భద్రతా బలగాల చేతుల్లో వారికి చావుదెబ్బ తప్పదని హెచ్చరించారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టురహితంగా మారుతుందని.. అమిత్ షా స్పష్టం చేశారు. నరమేధం కొనసాగుతోంది..సామ్రాజ్యవాదులు, దేశ, విదేశీ కార్పొరేట్లు, దోపిడీ పాలకుల సొంత లాభాల కోసమే.. భారతదేశంలో మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో ఈ నరమేధం కొనసాగుతుందని.. ఆ పార్టీ దళ సభ్యులు ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉండి దేశ సంపదను, శ్రమను కారు చౌకగా అమ్మడానికి, దోపిడీ అనుకూల విధానాలు సరళం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. దేశ వనరులను, శ్రమను కాపాడే లక్ష్యంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో పీడిత ప్రజల వైపు పోరాడుతున్నామని మావోయిస్టు దళ సభ్యులు చెబుతున్నారు. ఈ ప్రజా పోరాటాలు వారి సొంత లాభాలకు అడ్డుగా మారడంతో.. మావోయిస్టు పార్టీని, పీడిత ప్రజలను నిర్మూలించాలని పథకం పన్నారని ఆరోపిస్తున్నారు. దోపిడీ వర్గాలు తమ ఆర్థిక సంక్షోభాలను, తమ మార్కెట్ విస్తరణను యుద్ధం ద్వారా పరిష్కరించుకోవాలనుకుంటారని ఫైర్ అవుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆపరేషన్ కగార్‌ను కొనసాగిస్తున్నాయని మావోయిస్టు పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్లకు దోచిపెట్టడంలో, మావోయిస్టు పార్టీని నిర్మూలించడంలో బీజేపీ, కాంగ్రెస్‌లు వేర్వేరు కాదంటున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామని.. కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి సాయుధ బలగాల మద్దతుతో పాటు ఆర్థిక బలం కావాలన్నారని.. ఆనాటి నుంచి కాంగ్రెస్ అంటున్నారు.

# ఉద్యోగాల భర్తీపై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు.. బీఆర్ఎస్‌కు స్ట్రాంగ్ కౌంటర్!



**హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 55 వేల 172 ఉద్యోగాలు భర్తీ చేశామని.. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వివరించారు. అందులో 54 వేల 573 మందికి నియామక పత్రాలు కూడా ఇచ్చినట్టు వెల్లడించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేశామని వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా యువత ఉద్యోగ నియామకాలు లేకపోవడంతో అసంతృప్తితో ఉన్నారని భట్టి విమర్శించారు. ఉద్యోగాల కోసం యువత ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు ఉద్యోగాల కోసం ఈ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని.. నిరుద్యోగ యువత ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడేలా చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే 55 నుంచి 56 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గ్రూప్- నిర్వహించారా..గత పాలకులు గత పదేళ్లలో ఒక్క గ్రూప్- పరీక్ష కూడా నిర్వహించలేకపోయారని విక్రమార్క విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ పోస్టులను కూడా భర్తీ చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక పాత, కొత్త ఖాళీలను కలిపి గ్రూప్-నోటిఫికేషన్ విడుదల చేశామని వివరించారు. ఈ పరీక్షలను ఆపాలని కొంతమంది కోర్టుకు వెళ్లారని.. హామీ ఇచ్చినట్లుగానే 563 పోస్టులకు పరీక్ష నిర్వహించామని స్పష్టం చేశారు. మెగా డీఎస్సీ..11 వేల 62 ఖాళీలతో డీఎస్సీ నిర్వహించామని, 10 వేల 600 మందికి నియామక పత్రాలు ఇచ్చామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఉద్యోగ నియామక పరీక్షలన్నీ పారదర్శకంగా జరిగాయని, ప్రశ్నాపత్రం లీక్ కాలేదని, ఖాళీలను భర్తీ చేస్తున్నామని వివరించారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకారం ఖాళీ పోస్టులను దశలవారీగా భర్తీ చేస్తామని చెప్పారు. ఉర్దూ మాధ్యమంలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి డీ-రిజర్వేషన్ విధానాన్ని పరిశీలించాలని కొంతమంది సభ్యులు తనను కోరారని.. కానీ అది సాధ్యం కాలేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. బీఏసీ సమావేశం..'అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై బీఏసీలో స్పష్టత లేదు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయి. 27 అంశాలపై చర్చ జరగాలని స్పీకర్‌కు అందించాం. రైతు సమస్యలపై సభలో పూర్తిస్థాయి చర్చ జరగాలి. చర్చ జరిగేవరకు వదిలిపెట్టేది లేదు' అని పాయల్ శంకర్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ జరిగింది.. ఎన్ని రోజులు సభ జరపాలన్నది స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నిరసనలు..రేపు (మంగళవారం) తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. లగచర్ల రైతులపై కేసులకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని నాయకులకు స్పష్టం చేసింది. ఉదయం 11 గంటలకు అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించింది. రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసింది.

# సైనిక్ స్కూల్స్‌లో అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల.. తెలుగు రాష్ట్రాల్లో 8 పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లోని రెండు సైనిక్ స్కూల్స్‌తో సహా.. దేశవ్యాప్తంగా ఉన్న 33 సైనిక్ స్కూల్స్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి, తొమ్మిదో తరగతుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయింది. దరఖాస్తు దాఖలు చేసేందుకు డిసెంబర్ 20న ఆఖరు తేదీ. ప్రవేశ పరీక్ష జనవరి 28న నిర్వహిస్తారు. అధికారిక వెబ్‌సైట్ డైరెక్ట్ లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ధ్రువీకరణ పత్రాలు, స్టూడెంట్ ఫోటో, సంతకం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. పరీక్షా కేంద్రాలు..ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరులో పరీక్షా కేంద్రాలు ఉన్నాయి. తెలంగాణంలో హైదరాబాద్, కరీంనగర్‌లో ఉన్నాయి. ఆరో తరగతిలో చేరే వారికి ప్రవేశ పరీక్ష గుర్తింపు పొందిన అన్ని ప్రాంతీయ భాషల్లో ఉంటుంది. 300 మార్కులతో జరిగే ఈ పరీక్షకు సమయం రెండున్నర గంటలు ఉంటుంది. తొమ్మిదో తరగతిలో చేరే వారికి మాత్రం ప్రవేశ పరీక్ష కేవలం ఇంగ్లీష్ మీడియంలోనే ఉంటుంది. 400 మార్కులతో జరిగే ఈ




పరీక్షకు సమయం మూడు గంటలు ఉంటుంది. రాత పరీక్షల్లో అర్హత (40 శాతం మార్కులు) సాధించిన వారికి 1:3 నిష్పత్తిలో మెడికల్ టెస్టులు నిర్వహిస్తారు. ఏపీలో..ఆంధ్రప్రదేశ్‌లో రెండు సైనిక్ స్కూల్స్ ఉన్నాయి. అందులో ఒకటి విజయనగరం జిల్లా కోరుకొండలో ఉండగా, మరొకటి అన్నమయ్య జిల్లా కలికిరిలో ఉంది. కోరుకొండలో 1962 జనవరి 18న సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయగా, కలికిరిలో 2014 ఆగస్టు 20న సైనిక్ స్కూల్ ఏర్పాటు చేశారు. అప్లికేషన్ ఫీజు..జనరల్, డిఫెన్స్ కేటగిరీ అభ్యర్థులకు రూ.650, ఎస్‌సీ, ఎస్‌టీ అభ్యర్థులకు రూ.500 ఉంటుంది. ఈ పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి. అర్హతలు..ఆరో తరగతిలో బాలబాలికలకు ప్రవేశం, తొమ్మిదో తరగతిలో బాలురకు మాత్రమే ప్రవేశం కల్పిస్తారు. ఆరో తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులు 2013 ఏప్రిల్ 1 నుంచి 2015 మార్చి 31 మధ్య పుట్టి ఉండాలి. వారి వయస్సు 10 నుంచి 12 ఏళ్లు ఉండాలి. తొమ్మిదో తరగతిలో ప్రవేశం పొందే విద్యార్థులు 2010 ఏప్రిల్ 1 నుంచి 2012 మార్చి 31 మధ్య పుట్టి ఉండాలి. 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. అప్‌లోడ్ చేయాల్సినవి..1. బర్త్ సర్టిఫికేట్2. కుల ధ్రువీకరణ పత్రం3. నివాస ధ్రువీకరణ పత్రం4, సైనిక ఉద్యోగుల పిల్లలకు సర్వీసు ధ్రువీకరణ పత్రం5. మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు పీపీవో(రిపోర్టింగ్- జగదీశ్వరరావు జరజాపు, హిందుస్తాన్ టైమ్స్ తెలుగు)

# మేడారం ఆలయాలకు మహర్దశ.. భారీగా నిధులు కేటాయింపు.. త్వరలో పనులు ప్రారంభం



**హైదరాబాద్ :**మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి టెండరు ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి. 2026లో జరిగే మహాజాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులు పట్టుదలగా ఉన్నారు. ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.1.92 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు వేగంగా జరుగుతాయని అధికారులు చెబుతున్నారు. 1971లో దేవాదాయశాఖ వనదేవతలిద్దరికీ ఆలయాలు నిర్మించింది. అవి చిన్నగా ఉండటం, ప్రస్తుతం భక్తుల రాక పెరగడంతో పూజా కార్యక్రమాలకు ఇబ్బందిగా మారింది. దీంతో నూతన నిర్మాణాలు చేపట్టాలని పూజారులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు. దీనిపై దృష్టిసారించిన దేవాదాయశాఖ.. ఈ ఏడాది మహాజాతర ముగిసిన తర్వాత మార్చిలో ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ నేపథ్యంలో.. నవంబరులో రూ.1.92 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నెల 12న టెండరు ప్రక్రియ ముగిసింది. త్వరలోనే పనులు ప్రారంభించి మహాజాతర కంటే ముందే నిర్మాణం పూర్తి చేస్తామని.. మేడారం ఆలయ కార్యనిర్వహణాధికారి స్పష్టం చేశారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర.. దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర. రెండేళ్లకోసారి జరిగే ఈ వనదేవతల జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. గతంలో కేవలం జాతర సమయంలోనే భక్తులు వచ్చేవారు. కానీ ఇప్పుడు నిత్యం వేల మంది అమ్మవార్ల దర్శనం కోసం వస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

### ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల బ్యూరో:**-ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు టి మణిరాంసింగ్ తన దరఖాస్తులో 1993లో నిర్మించుకున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన బొద్దుల రాజయ్య తాను వృద్ధుడిని అయి పక్షవాతం వ్యాధి బాధపడుతున్నానని, తన కుటుంబ పోషణ కష్టంగా ఉందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఆత్రం తిరుపతి తన తండ్రి పేరిట గ్రామ శివారులో గల భూమి వివరాలను తమకు తెలియకుండా పహాణి రికార్డులలో మార్చారని, ఈ విషయమై సవరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం సంద్రల్ పెట గ్రామానికి చెందిన గుమాస బానయ్య తన తండ్రి నుండి వరిపేట గ్రామ శివారులో వచ్చిన భూమిని సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఇట్టి భూమిని తమకు తెలియకుండా ఎవరి పేరిట మార్పు చేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భాజపా కోటపల్లి మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య తన దరఖాస్తులో మండలంలోని పారుపల్లి-లింగన్నపేట గ్రామాల మధ్య నూతనంగా నిర్మించిన వంతెనకు ఇరువైపులా ఉన్న హైటెన్షన్ విద్యుత్ తీగల కారణంగా ప్రయాణికులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో పాటు పత్తి, ధాన్యం, గడ్డి ఇతరములు తరలించేందుకు ఇబ్బందిగా మారిందని, ఇట్టి విద్యుత్ తీగలను తొలగించి ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**జిఎం(పర్సనల్) వెల్ఫేర్ శ్రీనివాస రావు**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వ ర్యంలో ఈనెల 23వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అత్యంత ప్రతిష్టాత్మకముగా జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలకు జయప్రదం చేయాలని జిఎం( పర్సనల్) వెల్ఫేర్ ఆర్‌సి అండ్ కన్వీనర్ కే.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటారని తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా సింగరేణి ప్రధాన కార్యాలయము నుండి ప్రకాశం స్టేడియం వరకు జరిగే సింగరేణి రన్, అనంతరం ప్రకాశం స్టేడియం నందు సింగరేణి సేవా సమితి సభ్యులచే ఏర్పాటు చేసే స్టాల్స్ లో సేవా సభ్యులు తయారుచేసే వస్తువుల ప్రదర్శనలో సింగరేణి సేవా మహిళలు చురుగ్గా పాల్గొనాలని అదేవిధంగా సేవా మహిళల కోసం వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.హరిణి సత్యనారాయణ, జి.సునీతా వేంకటేశ్వర రెడ్డి, డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ పిఏ కే.వర ప్రసాద రావు, సేవా కొ-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రెటరీ కే.సుజాత, సేవా సభ్యులు పాల్గొన్నారు.వెల్ బేబీ షో పోటీలు...సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలను పురస్కరించుకొని ఉద్యోగుల కుటుంబ మహిళలకు కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు వెల్ బేబీ షో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సిఎంఓ పి.సుజాతతో పాటు ఏసిఎంఓ ఎం.ఉష ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ వెల్ బేబీ షో పోటీలలో గెలుపొందిన విజేతలకు 23న ప్రకాశం స్టేడియంలో ' జరిగే సింగరేణి దినోత్సవ ప్రధాన వేడుకలలో బహుమతులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ పి.సుజాతతో పాటు ఏసిఎంఓ ఎం.ఉష , డివై.సిఎంఓ సునీల, డాక్టర్ క్యాబ తస్నీన్, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, మట్రొన్ మిస్ శాలే ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన పనితీరుతో లక్ష్యాన్ని చేరుకోవడం సులువు





**మందమర్రి:**-సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం తోపాటు తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ కన్వీనర్,ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా సోమవారం ఏరియాలోని కేకే ఓసిపి గనిపై మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం, ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏఐటియుసి ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఐఈడి డిజిఎం పి రాజన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్, ఈ అండ్ ఎం డిజిఎం వెంకటరమణ, గని మేనేజర్ రామరాజు, సంక్షేమ అధికారి సందీప్, గని అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో ప్రతిభ కనబరిచి మట్టె రవీందర్

**ఆప్యాయతలు ఓలలాడాలి అనే కవితకు ద్వితీయ బహుమతి**



**మంచిర్యాల బ్యూరో:**-తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో పట్టణానికి చెందిన మట్టె రవీందర్ అత్యంత ప్రతిభ కనబరిచారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన జాతీయ సాహిత్య సంబరాల్లో భాగంగా పోటీల ఫలితాలు ప్రకటించడంతో పాటు విజేతలకు బహుమతులు ప్రదానోత్సవం చేశారు. తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక మూడవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ స్థాయి కవితల పోటీ నిర్వహించగా, ఓ నాగరికతా నీ ప్రయాణం ఎటువైపు అనే అంశంపై కవితలు స్వీకరించారు. వీటిలో ఆప్యాయతలు ఓలలాడాలి అనే శీర్షికన మట్టె రవీందర్ రాసిన కవిత జాతీయ స్థాయి ద్వితీయ శ్రేణిలో నిలిచింది. తెలుగు వెలుగు సాహిత్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ పైడి నవనీత రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డీఎస్ఓ రఘురమణ రాజు, ఇతర అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కవితా పురస్కారాలకు ఎంపికైన వారిని ముఖ్య అతిథులు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు ఆర్ఎస్ఎస్వీఎస్ మూర్తి, ప్రధాన కార్యదర్శి నారాయణ రావు, సలహాదారు కిలపర్తి దాలినాయుడు, న్యాయ నిర్ణేతలు గౌరవరాజు సతీష్ కుమార్, గంటా మనోహర్ రెడ్డి, సహస్ర గేయ రచయిత మౌన శ్రీ మల్లిక్, ట్యాగ్ లైన్ కింగ్ డాక్టర్ ఆలపాటి, నంది అవార్డు గ్రహీత సాధ నాల వెంకట స్వామి నాయుడు, చొప్పదండి రాధా బహు మతు లు అందజేశారు. విశాఖపట్నం, హైదరాబాద్, మహారాష్ట్ర, పాం డిచ్చేరి, యానాం ప్రాంతాల నుండి పలువురు రచయితలు, కవులు మహా కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బాల ప్రతిభా, యువతకు సమాజ సేవా పురస్కారాలు అందజేశారు. జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ జాతీయ సాహిత్య సంబరాల పండుగ కొన సాగగా, బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ దివ్య ప్రవచనం, ఆశీస్సులు అందించారు. కవితల పోటీల్లో ప్రథమ స్థానానికి కరీం నగర్ కు చెందిన కరిపె రాజ్ కుమార్, ఎంపిక కాగా ద్వితీయ బహుమతి పట్టణానికి మట్టె రవీందర్, తృతీయ బహుమతి హైదరాబాద్ కు చెందిన అశోక్ ముదుంబ గెలుచుకున్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు

**క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు**





**తేదీ, డిసెంబర్ 16, 2024- నిర్మల్:** జిల్లా కేంద్రంలో సోమవారం రోజున సీఎం కప్ -2024 జిల్లా స్థాయి క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ స్ట్రీడి యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష్ అభినవ్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం క్రీడలు యువతకు క్రీడా ప్రాము ఖ్యతను చాటి చెప్పే గొప్ప వేదిక అన్నారు. యువతలో ఆత్మవి శ్వాసాన్ని పెంచడంతో పాటు వారి ప్రతిభను మెరుగుపరచడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలలో గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పాల్గొనేలా యువతను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మండల స్థాయిలో విజయవంతంగా పోటీలను నిర్వహించడం జరిగిందని నేటి నుండి 4 రోజులపాటు జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడలలో పాల్గొం టారని తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొంటున్నా ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గెలుపోటములు సహజమని, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసమే నిజమైన విజేతలుగా నిలబె డతాయి అన్నారు. యువత చదువుతోపాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా పథకాలు సాధించాలని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పిల్లల్లో అభివృద్ధి చేయడానికి, నైపుణ్యం కలిగిన కోచ్ లను నియమించడానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపుతానని తెలిపారు.మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కొరకు నిర్మల్ జిల్లాలో స్పోర్ట్స్ పాఠశాల నిర్మించే విధంగా తమవంతు ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగాలలో రెండు శాతం రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలు సాధించాలని కోరారుఅనంతరం కలెక్టర్ క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు

జిల్లా స్థాయిలో జరిగే క్రీడా పోటీలలో ఈ రోజు కబడ్డీ, ఖోఖో, బేస్ బాల్, సాఫ్ట్ బాల్, ఆర్చరీ, జూడో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా వ్యాప్తంగా 18 మండలాల నుండి సుమారు 1700 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కమార్ అహ్మద్, ఎఫ్.ఎ. సి.ఎస్ చైర్మన్ ధర్మాజీ రాజేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పేటా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రమేష్, భోజన్న, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి సునీల్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాలోని న్యాయమ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలిపి ఎం టి ఏ




**:-మహబూబాబాద్ :** స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్లో పి ఎం టి ఏ సంఘం పిలుపుమేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యలు 010 ఎకౌంటు ద్వారా జీతాలు చెల్లించాలని, రెండవ దఫా లో నియామకమైన ఉపాధ్యాయుల వేతన వ్యత్యాసాన్ని సరిచేయాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా పి ఎం టి ఏ వైస్ ప్రెసిడెంట్ పి .ఉపేందర్ మహిళా అధ్యక్షురాలు కీర్తన, సంఘ బాధ్యులు సంగీత, మరియు ప్రిన్సిపాల్ మరియు, అధ్యాపక బృందం పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

### ప్రజా సమస్యలను తక్షణం పరిష్కరించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు




**తేదీ, డిసెంబర్ 16, 2024 -నిర్మల్:** జిల్లా కేంద్రంలోసోమవారం రోజున కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజావాణిలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆమె అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి అర్జీలను స్వీకరించారు. విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రెవెన్యూ, భూ సంబంధిత తదితర సమస్యలపై ప్రజలు అర్జీలను సమర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్, మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న అర్జీలను వారంలోగా పరిష్కరించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే సంక్షేమ వసతి గృహాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ మెరుగైన విద్య, భోజన వసతులు కల్పించాలని, గ్రామాలలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారుఈ ప్రజావాణిలో ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు. పాల్గొన్నారు.

### ముధోల్ మండలం లోని విట్టోలి గ్రామానికి చెందిన.కలెవర్ సగరబాయి గారి కుమారుడు ఆరు నెలల క్రితం .అనారోగ్యం తో హాస్పిటల్ లో బిల్లులు ఎక్కువ అవ్వడం తో పేద కుటుంబానికి చెందిన వారు కావడం తో సిఎం రిలీఫ్ ఫండ్ కి ధరకాస్తు చేసేరు



**తేదీ, డిసెంబర్ 16, 2024నిర్మల్ జిల్లా :** ముధోల్ మండలం లోని విట్టోలి గ్రామానికి చెందిన.కలెవర్ సగరబాయి గారి కుమారుడు ఆరు నెలల క్రితం .అనారోగ్యం తో హాస్పిటల్ లో బిల్లులు ఎక్కువ అవ్వడం తో పేద కుటుంబానికి చెందిన వారు కావడం తో సిఎం రిలీఫ్ ఫండ్ కి ధరకాస్తు చేసేరు,గౌరవ నియులు శ్రీ భోస్లే నారాయణ్ రావు పటేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముధోల్ వారి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు.తెలంగాన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు శ్రీ సీతక్క గారికి ధన్యవాదములు తెలిపారు వారితో పాటు ఈ కార్యక్రమం లో రయుల గంగారెడ్డి మండల అధ్యక్షులు మరియు.యువ నాయకులు రాయులా శ్రీనివాస్ గారు.మరియు కుప్టి రమేష్, మాజీ సర్పంచ్.యువ నాయకులు ఆత్మ రామ్ ఓని.%సతీ% గంగారాం.సాయినాథ్ ఉప సర్పంచ్. కలేవర్దిగాంబర్ .గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణదుర్గం 45 రోజులుగా మృత్యువుతో పోరాడి..చిన్నారి మృతి



**కళ్యాణదుర్గం :**కళ్యాణదుర్గం పట్టణానికి చిన్నారి లిఖిత (8) డెంగ్యూ జ్వరం, మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. 45 రోజులుగా బెంగళూరులో చికిత్స పొందుతూ నేడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లిఖిత చికిత్స కోసం సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే సురేంద్రబాబు రూ. 10 లక్షల సాయం అందించారు. పలువురు దాతలు ముందుకొచ్చి వేలాది రూపాయలు సహాయం అందించినా లిఖిత మరణించడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో చోరీ

**హైదరాబాద్,డిసెంబర్16:** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నివాసంలో భారీ దొంగతనం జరిగింది. జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలోకి కొంతమంది దుండగులు చొరబడి దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఇంట్లో ఉన్న 7.5 లక్షల రూపాయల నగదును దుండగులు చోరీ చేసినట్లు సమాచారం. ఆదివారం రాత్రి ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న జైపాల్ యాదవ్ ఫిలిం నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆయన నివాసానికి వెళ్లి పరిశీలించారు. ఈ ఘటనపై విచార చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు సభ్యులకు ఆర్థిక సహాయం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 7గురు సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదు చెక్కులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం తన కార్యాలయంలో అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూ ఇటీవల కాలంలో పోడియం మంగు అలియాస్ దేవేందర్, మడకం అడిమె అలియాస్ అనూష,కోరం సోమయ్య అలియాస్ సోమ, సొడ్డి పొజ్జి అలియాస్ చిలుక, మడివి సోమిడి అలియాస్ రమ్య, మడకం ఇడుమయ్య అలియాస్ మహేష్, వ్యక్తి లక్ష్మయ్య అలియాస్ కల్లు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని వివరించారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ 2023-2024 సంవత్సరాల కాలంలో లొంగిపోయిన సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలియజేసారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుంటూ వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తున్నారని తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన నాయకులు సభ్యులు ఆయుధాలను వీడి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల హక్కుల తరుపున పోరాడాలని కోరారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునేవారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ స్థానిక పోలీస్ అధికారుల ద్వారా గానీ లేదా స్వయంగా జిల్లా ఎస్పీ ఎదుట గాని లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, దుమ్ముగూడెం సిఐ అశోక్ చర్ల సీఐ రాజువర్మలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి సహాయం చేయండి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకా రాలు అందించాల్సిన అవసరం ఉందని ముఖ్య ంగా పేద విద్యార్థులు ఉన్నత చదువుల్లో రాణి స్తున్నప్పటికీ వారికి ఆర్థిక ఇబ్బందులు వెంటా డుతున్నాయని అలాంటి వారిని గుర్తించి ఆర్థిక సహాయం చేయాలని జమాతే ఇస్లామి హింద్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. కొత్తగూడెంలోని స్థానిక కూలీ లైన్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా వారికి సోమవారం జమాతే ఇస్లామి హింద్ తరుపున నెల రోజులకు సరిపడా అల్పాహారంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువే సమాజం అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. అలాంటి చదువుకు పేదరికం అడ్డు కారాదని సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఊరికి పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. మనసు ఉన్న మహారాజులు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అవసరాలు తీర్చడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు రబ్బానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు రామారావు, హరిబాబు, లాలు, స్పందన తదితరులు పాల్గొన్నారు.


# జంబుగుంపలలో రెవెన్యూ సదస్సు



**కళ్యాణదుర్గం డిసెంబర్ 16 :**కుందుర్పి మండలం, జంబుగుంపల గ్రామంలో ప్రభుత్వం వారు, రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నారు. స్థానిక తహసీల్దార్ మరియు వారి సిబ్బంది ఈ సదస్సులో పాల్గొంటారు. కావున, జంబుగుంపల, కెంచంపల్లి, కొలిమిపాళ్యం, అప్పాజిపాళ్యం, కలిగులిమి గ్రామాలకుచెందిన రైతులకు, ఎలాంటి భూమి సంబంధిత సమస్యలున్న యెడల, వారి సమస్యను అధికారులకు అర్జీ రూపంలో తెలియజేసి, రసీదు పొంది తమ భూమి సమస్యలు పరిష్కరించుకోవాలని సవినయంగా కోరుతున్నాము. ఈ మేరకు కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు, రెవెన్యూ సదస్సులో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనవలసినదిగా సవినయంగా కోరుతున్నాము.

# క్రీడలతో ఆనందం ఆరోగ్యం

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:**ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు.. సోమవారం కొత్తగూడెంలోని ప్రగతి మైదానంలో సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల ద్వారా మెడల్స్ సాధించడం కంటే ఆటలను ఆడుతూ ఆస్వాదించడంలో ఎంతో ఆనందం దాగి ఉంటుందని అన్నారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు రాణించి జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ ద్వారా బహుమతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించామని ఇందుకోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు యువతను ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ప్రతిరోజు వ్యాయామం చేయడంతో పాటు ఆటలాడడం ద్వారా మనస్సుకు ఆరోగ్యకరమైన ప్రశాంతత కలుగుతుందని తెలిపారు. సీఎం కప్ లో పాల్గొనే క్రీడాకారులకు మంచి సలహాలు సూచనలు ఇస్తూ ప్రోత్సహించాలని సంబంధిత కోచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు కమలారాణి, రమేష్, శ్రీధర్, ఉదయ్, కాశీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ అవకతవకలపై విచారణ నిర్వహించండి



**మంచిర్యాల బ్యూరో:-**మిషన్ భగీరథలో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించాలని చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ నయీం కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లోని జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యా లయంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని తాండూరు మండలంలో మిషన్ భగీరథ గ్రిడ్ కు సంబంధించిన 600 ఎమ్ఎమ్ డయా, 700 ఎమ్ఎమ్ డయా పైపుల దొంగతనంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## 38 ఏండ్లుగా తీపి రుచులు అందించిన బాలాజీ స్వీట్ హౌస్

## ఘనంగా స్వీట్ హౌస్ 38వ వార్షికోత్సవం



**మందమర్రి:-**గత 38 సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు తీపి రుచులు అందించిన బాలాజీ స్వీట్ హౌస్ 38వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్ హౌస్ యజమాని అరసవల్లి బాలాజీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం బాలాజీ మాట్లాడుతూ, గత 38 సంవత్సరాలుగా తనను ఆదరించిన పట్టణ ప్రజలకు, చుట్టు పక్కల ప్రాంత ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు చేసే అవకాశాన్ని తనకు ఇవ్వాలని కోరుకున్నారు. స్వీటు హౌస్ స్థాపించిన నాటి నుండి పట్టణ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి, తన వంతుగా పేదవారిని అనేక రకాలుగా ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మార్కెట్ వ్యాపార సంఘం అధ్యక్షుడు తమ్మిశెట్టి విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ భాషా సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**విద్యార్థులు తెలుగు భాష ఆంగ్ల భాష గణిత భాషలలో సామర్థ్యాలను పెంపొందించుకోవలసిన ఆవశ్యకత ఎంతో ఉన్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉన్నారు. నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం భాషా సామర్థ్యాలు గణిత సామర్థ్యాల పెంపుదలకై ప్రత్యేకంగా రూపొందించబడిన పుస్తకాల వితరణ చేశారు. ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ గుంటూరు యు ఎస్ ఆర్ పబ్లికేషన్స్ ప్రత్యేకంగా రూపొందించి ముద్రించబడిన ప్రత్యేక పుస్తకాలను విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు. అత్యున్నత విద్యావంతులు జానపాటి మాణిక్యరావు రూపు దిద్దిన పుస్తకాలను అతి తక్కువ ధరలకే అన్ని పాఠశాలలో పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులందరూ తెలుగు భాష ఆంగ్లభాష గణితములలో నైపుణ్యాలను సామర్థ్యాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు.

విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో ఈ ప్రత్యేకమైన పుస్తకాలను రూపొందించి వాటిని అతి తక్కువ ధరలకు పంపిణీ చేస్తున్న యు ఎస్ ఆర్ పబ్లికేషన్స్ కి వారి ప్రతినిధి జానపాటి మాణిక్యరావుకి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవి సినీగీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత ఈ పుస్తకాల ప్రత్యేక ప్రతినిధి జానపాటి మాణిక్యరావు ఈ ప్రత్యేక పుస్తకాలలోని తెలుగు భాషలోని సామర్థ్యాలు ఆంగ్ల భాషలోని సామర్థ్యాలు గణిత సామర్థ్యాలు చిత్రలేఖనంలోని మెలకువలను తదితర ప్రత్యేక అంశాలను సవివరంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ దాదాపు 2000 రూపాయల విలువైన ఈ ప్రత్యేక పుస్తకాలను తన సౌజన్యంతో స్వయంగా విద్యార్థులకు వితరణగా అందించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, సహ ఉపాధ్యాయులు షఫీ అహ్మద్, పుస్తకాల ప్రత్యేక ప్రతినిధి జానపాటి మాణిక్యరావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ ను సందర్శించిన సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస రెడ్డి

**కరోనాలో రద్దు అయిన రైళ్ళను తిరిగి పునరుద్ధరించాలని విజ్ఞప్తి**

**రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశం**

**స్వాగతించి ఘనంగా సత్కరించిన రైల్వే అధికారులు యూనియన్ నాయకులు**








**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ను సోమవారం ఇటీవల సికింద్రాబాద్ డివిజన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ గా నామినేటెడ్ అయిన వై.శ్రీనివాస్ రెడ్డి సందర్శించి అధికారులతోపలు అంశాలను సమస్యలను చర్చించి రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించటం జరిగింది. ఈ సందర్భంగా

వై.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కరోనాలో రద్దయిన కొలహపూర్ ఎక్స్ప్రెస్, కాజిపేట్ డోర్నకల్ ప్యాసింజర్ రైళ్లు ను పునరుద్ధరించాలని భద్రాచలం రైల్వే లైన్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని కొత్తగూడెం కేంద్రంగా కొవ్వూరు రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నుండి పుణ్యక్షేత్రమైన తిరుపతికి ప్రత్యేక స్పెషల్ ట్రైన్ ఏర్పాటు చేయాలని మణుగూరు నుండి డోర్నకల్ వరకు మంజూరైన డబుల్ రైల్వే ట్రాక్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని చెప్పారు. కొత్తగూడెం నుండి బలార్షా వరకు వెళ్లే సింగరేణి ట్రైన్ లో కూర్చోవడానికి సీట్లు టాయిలెట్స్ తదితర సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని తక్షణం పుష్పుల్ ట్రైన్ మార్చి పాత ట్రైన్ ని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని రైల్వే స్టేషన్లో ఎస్కలేటర్ తోపాటు క్లీన్ అండ్ గ్రీన్ వెయిటింగ్ హాల్స్ వెహికల్ పార్కింగ్ మంచి పరిశుభ్రమైన తిను బండారాలను తదితర సౌకర్యాలను నిరంతరం నిర్వహించాలని అధికారులకు విన్నవించారు. అట్లాగే కొత్తగూడెం నడి బొడ్డులో ఉన్న రాజీవ్ పార్క్ ప్రగతి మైదాన్ కు వెళ్లే వాకర్సు ప్రజల సౌకర్యం కోసం దారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఏరియా ఆఫీసర్ మీనా మాట్లాడుతూ సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైల్వే బోర్డు మెంబర్గా ఎన్నికైన వై.శ్రీనివాస్ రెడ్డి మొదటిసారిగా రైల్వేస్టేషన్లో సందర్శించిన సందర్భంగా ఆయనను రైల్వే అధికారులు యూనియన్ నాయకులు స్వాగతించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ సివిల్ ఇంజనీర్ జావేద్, సికింద్రాబాద్ డివిజన్ యూనియన్ ప్రెసిడెంట్ కాజా బాబాతో పాటు కాంగ్రెస్ నాయకులు బాల ప్రసాద్ రాజేష్, శ్యామ్, మాజీ స్టేషన్ మాస్టర్ చలం, నాయకులు రామారావు రవితేజ, సైదులు, శ్రీనివాస్, వెంకటేష్, సత్యనారాయణ, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో ప్రివిలేజ్

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాసనసభలో ప్రివిలేజ్ మోషన్ పెట్టాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు. రాష్ట్ర అప్పులపై శాసన సభను, ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. తెలంగాణ అప్పులు కేవలం రూ.3.89 లక్షల కోట్లు అని ఆర్‌బీఐ తన నివేదికలో స్పష్టం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రూ.7లక్షల కోట్ల అప్పులు ఉన్నాయంటూ తప్పుదోవ పట్టిస్తున్నాయని చెప్పారు. అందుకే సభాహక్కుల నోటీసు ఇస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ అప్పులపై ఆర్థిక మంత్రి ప్రసంగం పూర్తిగా అవాస్తవమని ఇటీవల "హ్యాండ్‌బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్" పేరిట రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన నివేదిక నిరూపించిందని స్పీకర్ దృష్టికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. 2014-15లో తెలంగాణ మొత్తం రుణాలు రూ.72 వేల 658 కోట్లు ఉండగా, 2024 మార్చి నాటికి ఈ రుణాల మొత్తం రూ. 3,89, 673 కోట్లకు చేరిందని ఆర్‌బీఐ వెల్లడించిందని తెలిపారు. రాష్ట్ర అప్పులపై ఆర్థిక మంత్రి ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చి గత బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించారని తెలిపారు. కావున తెలంగాణ శాసనసభ కార్య విధాన, కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని 168 (1) నిబంధన ప్రకారం భారత రాష్ట్ర సమితి శాసనసభా పక్షం తరపున ఆర్థిక మంత్రిపై సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇస్తున్నామని తమ పిటిషన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ధర్మ సమాజ్ పార్టీ తరపున తోక చేన్నప్ప కుటుంబానికి ఆర్థిక సహాయం



**16/12/2024/ నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని :**మంథన్ గోడ్ గ్రామానికి చెందిన తోక చేన్నప్ప తేదీ 14/12/2024 వ రోజు రాత్రి 7 గంటలకు హైదరాబాదు గాంధీ ఆస్పత్రిలో మరణించడం జరిగింది తోక చేన్నప్ప మరణంతో వారి కుటుంబం తీవ్ర శోకంలో మునిగిపోయారు తోక చేన్నప్ప కు ఇద్దరు కూతుర్లు ఒక బాబు భార్య లక్ష్మి ఉన్నారు చెన్నప్ప అంత్యక్రియలకు ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ తరపున 9000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గువ్వల శివరాజ్ మాట్లాడుతూ మంతన్ గోడు గ్రామంలో పేద వర్గాలైన బీసీ, ఎస్సీ,ఎస్టీలు,పేద ఓసీ లు మరణిస్తే వారి అంత్యక్రియలకు వాళ్ల కుటుంబానికి ధర్మ సమాజ్ పార్టీ తరపున ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది అని తెలియజేయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా నాయకులు గువ్వల శివరాజ్ మహారాజ్, శ్యామ్ కుమార్ (పి.డి),లంబాడి ఆంజనేయులు మహారాజ్, మూర్తి మహారాజ్, దినేష్,పిల్లి కృష్ణ,చమకల్,నర్సింహులు, ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో మారుమ్రోగిన శ్రీ అయ్యప్ప స్వామి నామస్మరణ

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష**



**షాద్ నగర్ డిసెంబర్16:**షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో శ్రీ అయ్యప్ప స్వామి నామ స్మరణ మారుమ్రోగింది. అయ్యప్ప స్వాములు, భక్తులు శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఇందులో భాగంగానే అయ్యప్ప స్వాములకు నిత్య బిక్ష కార్యక్రమంలో భాగంగా ఈ రోజు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్వాములకు బిక్షా ప్రసాదాన్ని వితరణ చేశారు. ప్రతి యేటా వేలాది మంది అయ్యప్ప స్వాములకు నిత్య బిక్షను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు నిత్య బీక్ష నిర్వాహకుల పనితీరులను కొనియాడారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ సహకార యూనియన్ చైర్మన్ రాజవరప్రసాద్, వెంకట్రాం రెడ్డి, రేటికల్ నందీశ్వర్, రఘునాథ్ యాదవ్, చెట్ల నరసింహా, లక్ష్మీనరసింహా రెడ్డి, చింటూ, సిద్దెల శ్రీనాథ్, సత్యనారాయణ, గుండు అశోక్, పులిజాల నవీన్, సందీప్ సింగ్, గుడ్డు యాదవ్, శీలం శ్రీకాంత్, తమకొండ రాజశేఖర్, కావలి అశోక్ యాదవ్, దుమ్మని నవీన్, నార్ల శ్రీనివాస్, రాఘవేందర్ గౌడ్, సాయి తేజ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోసం వైద్యారోగ్యమంత్రికి వినతి

## మక్తల్, ఆత్మకూరులలో ఏర్పాటు చేయాలని కోరిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**16/12/024/ నారాయణపేట జిల్లా :**మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆత్మకూరులోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వినతిపత్రం అందించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో దామోదర్ రాజనర్సింహను కలిసి మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు సుమారు 100కు పైగా కిలోమీటర్లు ప్రయాణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలియజేశారు. వెంటనే మక్తల్ ఆత్మకూరులలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి, డయాలసిస్ రోగులకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. స్పందించిన వైద్యాలకు శాఖ మంత్రి... వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్లు ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ సిద్దేశ్వర ఆలయంలో హెూమం



**/ మద్దూరు, ( డిసెంబర్ 16 ) :** మద్దూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం లోని స్వయంభూ లింగం గా వెలసిన శ్రీ సిద్దేశ్వర ఆలయంలో సోమవారం రోజు క్యాతన్ పల్లి శివకుమార్ స్వామి, నరసింహస్వామి, శివకు మార్, శ్రవణ్ కుమార్ స్వాముల ఆధ్వర్యంలో శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి అభిషేకము, నవగ్రహ పూజ, శాంతి హెూమంనిర్వహించారు. వెంకటమ్మ రేవంత్ కుమార్ దంపతులు హెూమం నిర్వహించేందుకు ఆర్థిక సాయం చేశారు, హెూమం మరియు పూజా కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రత్నమ్మ, శంకరయ్య యాదవ్, బీసీ సంఘం తాలూకా అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్, పావని, వెంకటేష్, చంద్రకళ, భగవంతమ్మ, అంజప్ప, బీములు,రవికుమార్,శ్రీకాంత్,అనిల్ కుమార్, రాధిక, సావి్ర తమ్మ, మహిపాల్ రెడ్డి, వంచర్ల బాలమణి, లక్ష్మయ్య గౌడ్, తమ్మప్ప, వెంకటమ్మ హనుమంతు, భీమమ్మ మొగులప్ప, కొత్త కాపు అనంతరెడ్డి, ఉనిఖ్యమ్మ లక్ష్మణ్ నాయక్ ఇతర భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**కేరళ తరహాలో ఇందిరమ్మ ఇంటికి 10 లక్షలు ఇవ్వాలి**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య**



**నమస్తే భారత్ :-మరిపెడ :**జెమిలి ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తుందని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు.మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో సోమవారం సిపిఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం సీనియర్ నాయకులు నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అలవాల వీరయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెమిలి ఎన్నికలను 23 పార్టీలు 233 మంది ఎంపీలు వ్యతిరేకిస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొండిగా వ్యవహరిస్తూ కేంద్ర ప్రభుత్వం బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తుందని వీరయ్య ధ్వజమెత్తారు. 2374 కోట్ల రూపాయలు దేశ సంపదను దోచుకోని దేశానికి మచ్చ తెచ్చిన గుత్తాపెట్ట కూడదారుడు ఆదాని ని కేంద్ర ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని వీరయ్య కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 77 స్వతంత్ర భారతవాని లో బిజెపి అధికారంలోకి వచ్చినంక పదేండ్ల కాలంలో 100 లక్షల కోట్లు అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. ఈ దేశంలో సంపద సృష్టించిన కార్మికులు మరో పక్క అర్ధాకలితో అలమటిస్తుంటే.. దేశాన్ని దోచుకున్న 382 మంది పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇచ్చిందని ఇది ఎక్కడి నీతిఅని ఈ దేశం ఎటువైపు పోతుందని ప్రశ్నించారు.? 12 లక్షల రూపాయలు కేటాయిస్తే దేశంలో ఉన్న రైతులందరికీ అప్పులు మాపి చేయవచ్చని ప్రభుత్వానికి గుర్తు చేశారు. దేశంలో ఉన్న వ్యవసాయ కూలీలకు దినసరి కూలి 600 రూపాయలు చెల్లించిన రెండు లక్షల కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తూ ఆర్థిక సంక్షోభం వైపు పాలకులు మళ్ళిస్తున్నారని విమర్శించారు. 77 సంవత్సరాల కాలంలో బిజెపి, కాంగ్రెస్ విధానాలపై ప్రజలు విసిగిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి ఉద్యోగ ఉపాధి దెబ్బతింటుందన్నారు. దేశంలో ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న కాలంలో మన దేశం మరో శ్రీలంక తరహాలో కమ్యూనిస్టులు వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎంతో దూరం లేవన్నారు. కార్మికులు ఉద్యోగ వర్గాలు కన్నెరచేస్తే ఈ ప్రభుత్వం కుప్ప కూలిపోతుందన్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చి ప్రథమ వార్షికోత్సవం నిర్వహించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలను ఆవిరి చేసే విధంగా చూస్తుందన్నారు. పేదలకు ఇస్తామన్న ఇండ్లు ఇవ్వకపోగా జాప్యం చేస్తుందన్నరు . కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో ప్రతి ఇంటికి 10 లక్షల రూపాయలు గృహ నిర్మాణానికి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా పేదోడి ఇంటి కోసం 10 లక్షల రూపాయలు కేటాయించి చెల్లిస్తామని ప్రకటించిన కేరళవామపక్ష ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి పినరన్ విజయన్ కు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి గుండాగానీ మధుసూదన్, మండల నాయకులు బాణాల రాజయ్య, జిన్నా లచ్చయ్య, కొండ ఉప్పలయ్య, గ్రామ సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, కామీడ్ల వెంకన్న, జినక సైదులు, జామ్మూర్తి, జిన్నా మాధవి, నందిపాటి ఉప్పలమ్మ, సుజాత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజా

# ఆకట్టుకున్నా కేరళ వాయిద్యాలు

**భక్తిశ్రద్ధలతో పట్టణంలోని పోచమ్మ దేవాలయం శ్రీ అయ్యప్పస్వామి పఠంతో పాటు కన్నెస్వాముల దీపపు జ్యోతులతో ఊరేగింపు**

**వేలాదిగా తరలివచ్చిన అయ్యప్ప మాలధారులు**

**అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన దేవాలయం**

**పూజాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, పలువురు నాయకులు**





**షాద్ నగర్ డిసెంబర్16:**శ్రీశ్రీశ్రీ గురుబ్రహ్మ సతీషన్ నాయర్ గురు స్వామి ఆశీస్సులతో పట్టణంలోని శ్రీ శివ మారుతి గీత అయ్యప్ప మందిరంలో ఆదివారం రాత్రి శ్రీ గిరిష్ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప భక్త సమాజం నిర్వాహకులు నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.అంతకు ముందు పట్టణంలోని పోచమ్మ దేవాలయం నుంచి కేరళ వాయిద్యాల మధ్య అయ్యప్ప స్వామి పటంతో పాటు కన్నె స్వాములు దీపపు జ్యోతులతో ఊరేగింపు నిర్వహించారు. కేరళ వాయిద్యం అందర్నీ ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం దేవాలయంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి వేలాదిమంది అయ్యప్ప మాలధారులు, భక్తులు తరలివచ్చారు. మహా పడిపూజ లో స్వాములు ఆలపించిన భక్తి పాటలకు భక్తులు పరవశించి పోయారు. దేవాలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. మహా పడిపూజ కార్యక్రమం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం ,బిజెపి నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, పలువురు నాయకులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్త సమాజం సభ్యులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం పడివందన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు, భక్తులకు అల్పాహారం పంపిణీ చేశారు.

# ప్రధానమంత్రి మోడీ స్పందించాలి యు ఎస్ ఎఫ్ ఐ వీరబాబు

**:-విజయవాడ :**యుఎస్ఎఫ్ఐ ప్రథమ జాతీయ మహాసభలు డిసెంబర్ 14 15 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఉదయ్ అధ్యక్షతన నిర్వహించిన మహాసభ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు తొలిసారిగా జాతీయ మహాసభలో తెలంగాణ రాష్ట్ర కమిటీ తరఫునుండి ప్రసంగించడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ప్రైవేటు యూనివర్సిటీల కు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ యూనివర్సిటీల్ని తీసుకురావాలని ప్రభుత్వ యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట




వేయాలని ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని దేశంలో మెడికల్ కళాశాలలు ప్రత్యేకంగా కేటాయించాలని ఈ మహాసభలు కేంద్ర విశ్వవిద్యాలయాలు కు పెద్దపీట వేయాలని వారు మాట్లాడుతూ అనేక అంశాల పైన ప్రతి రాష్ట్రం నుంచి వచ్చినటువంటి డెలిగేట్స్ కు కేంద్ర ప్రభుత్వం ప్రవేటు విద్యాసంస్థల ను ప్రోత్సహించకుండా మన ఉద్యమాలు ఉండాలని ప్రభుత్వ విద్యా విద్యారంగాన్ని కాపాడడం కోసం ప్రతి పేద విద్యార్థికి విద్య అనేది అంగట్లో సరుకులాగా మారకుండా విద్య అనేది ప్రతి పేదవాడికి అందే విధంగా మన పోరాటం అన్ని రాష్ట్రాల్లో దేశవ్యాప్తంగా ఉండాలని వీరబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రంలో ఉన్నటువంటి మన సంఘ నాయకులు పేద విద్యార్థికి విద్య అనేది అందకపోతే మరెన్నో ఉద్యమాలకు సిద్ధము అవ్వాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అధ్యక్షులు ఆల్ ఇండియా కార్యదర్శి వివిధ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ముఖ్య నాయకులు కార్మిక సంఘ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సిపిఐ జాతీయ నాయకులు ఎం సిపిఐ వివిధ రాష్ట్రాల నాయకులలు తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేట నియోజకవర్గ అసెంబ్లీ జనరల్ సెక్రటరిగా విజేందర్ నాయక్



**పర్వతగిరి :**యువజన కాంగ్రెస్ ఎన్నికలో వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ జనరల్ సెక్రటరిగా విజేందర్ నాయక్ అత్యధిక మెజారిటీ తొ గెలుపొందారు. ఎన్నికైన సందర్భంగా.. మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించిన యువతకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులకు, స్నేహితలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. గెలుపుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా యువజన ప్రెసిడెంట్ కేఆర్ దిలిప్ రాజ్, నియోజకవర్గ ప్రెసిడెంట్ ఆవుల పవన్ కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ బొక్కల ప్రమోద్, మండల ప్రెసిడెంట్ గొడుగు వినయ్ కుమార్, సీనియర్ మండల నాయకులు మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ మరియు తదితరులకు అభినందనలు తెలిపారు.


# సక్షేమ దిహ్యాంగ సేవా సంస్థ

**వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎంఈఓ తిప్పేస్వామి**



**కుందుర్పి :**సక్ష్యం దీవ్యాంగ సేవ సంస్థ ఆధ్వర్యంలో కుందుర్పి మండల కేంద్రమైన తహసీల్దార్ ఎస్పీ శ్రీనివాసులు ఎస్సై నగే కృషి మరియు మండల ఎంఈఓ తిప్పే స్వామి చేతుల మీదుగా చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరశ్రాయులు అయినా కొంత మంది దీవ్యాంగులను గుర్తించి....దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది....తహసీల్దార్ మాట్లాడుతూ.... ఇలాంటి వారికి సేవ చేయడం ఆ భగవంతుడు మనకిచ్చే గొప్ప అదృష్టమని.నిజంగా సక్ష్యం దీవ్యాంగ సంస్థ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు ఎంఈఓ. తిప్పేస్వామి మాట్లాడుతూ... భవిషత్తు లో ఇలాంటి కార్యక్రమం లో మిమల్ని భాగ్యస్వాములు చేయాలనీ సక్ష్యం సంస్థ నిర్వాహకులకు తెలియజేసారు.ఎస్సై,నాగేష్ సామాజిక సేవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని... తన వంతుగా... దీవ్యాంగుడైనా రామాంజినేయులు కు మరియు దివ్యాంగురలైన ఉమాదేవి కి దుప్పట్ల తో పాటు ఒక్కొక్కరికి 500 చెప్పున 1000 రూపాయలు సహాయం అందించడం జరిగింది. ఎస్సై నగేష్ కు సక్ష్యం దివ్యాంగ సేవ సంస్థ తరుపున నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.... ఈ కార్యక్రమం లో ఏఎస్ఐ అక్కులన్న, టీడీపీ నాయకులు ఎర్రగుంట ఆనంద్ మరియు సక్ష్యం దీవ్యాంగ సేవ నిర్వాహకులు సజ్జల వెంకటేశులు, మర్రిస్వామి, లక్ష్మి,ఈరన్న భీమరావ్ మొదలైన తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి పోటీలలో వివిధ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ



**మద్దూరు, ( డిసెంబర్ 16 ) :** సోమవారం మండల స్థాయిలో నిర్వహించిన జీవశాస్త్ర ప్రతిభా పరీక్షలో తెలుగు మాధ్యమంలో మొదటి బహుమతి సింధుజ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెనివట్ల మరియు రెండో బహుమతి సంధ్యారాణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెనివట్ల,మూడో బహుమతి లక్ష్మి కస్తూర్బా బాలిక విద్యాలయం మద్దూరు, ఆంగ్ల మాధ్యమంలో మొదటి బహుమతి వైష్ణవి గీతాంజలి హై స్కూల్,రెండో బహుమతి శశాంక బాలుర ఉన్నత పాఠశాల, మూడవ బహుమతి సౌమ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటారు. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలకృష్ణ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు లాజరు, భరత్, శారద , భీమ్లా నాయక్ రాజరత్నం, అనిల్ కుమార్,రాజు నాయక్ పాల్గొన్నారు.

# గురుకులాలంటేనే కేసీఆర్ గుర్తుకొస్తారు

**హైదరాబాద్, డిసెంబర్ 16 :** కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద స్కూళ్లపై సరైన లెక్కలు కూడా లేవని, స్కూళ్లలో జీరో ఎన్‌రోల్‌మెంట్‌పై చర్చించాలని కోరామని, విద్యాలయాలపై తమ ప్రశ్నను చర్చకు అనుమతించలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురుకులాలు అంటే ఈ ప్రభుత్వానికి కేసీఆర్‌నే కనిపిస్తున్నారని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన గురుకులాల్లో 5 లక్షల మంది చదువుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో ఈ ఏడాది 2 లక్షల మంది తక్కువగా చేరారని పేర్కొన్నారు. దీనిపై ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. కేవలం 10 మంది విద్యార్థులున్న దాదాపు 4 వేల స్కూళ్లు ఉన్నాయని చెప్పారు. 10 మందికి లోపు విద్యార్థులున్న స్కూళ్ల టీచర్లను వేరే చోటికి బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 6 వేల స్కూళ్లు మూసివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. కేసీఆర్ హయాంలో విద్యార్థులకు మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చామని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ ప్రభుత్వం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ ఎత్తిసిందని అన్నారు. విషాహారం, కుక్క, పాముకాట్లతో గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని సబితా ఇంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై అసెంబ్లీలో బీఆర్ఎస్ అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం పారిపోయిందని అన్నారు.

# ఒకే బంతికి ఒకేసారి.. మెయిన్ అంపైర్ వైడ్ ఇస్తే.. స్క్వేర్ లెగ్ అంపైర్ ఔట్.. రెండూ సరైనవే



నేపాల్ ప్రీమియర్ లీగ్ (ఎన్పీఎల్)లో సోమవారం (డిసెంబరు 16) ఒక ఫన్నీ సన్నివేశం చోటు చేసుకుంది. కర్నాలీ యాక్స్, ఫార్ వెస్ట్ రాయల్స్ జట్ల ఈరోజు మ్యాచ్ జరగగా.. కర్నాలీ జట్టుకు చెందిన ఓ బ్యాటర్ కామెడీగా స్టంపౌట్ అయ్యాడు. ఈ ఔట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఇద్దరూ అంపైర్లు.. రెండు నిర్ణయాలువాస్తవానికి స్పిన్నర్ వేసిన ఆ బంతిని మెయిన్ అంపైర్ వైడ్‌గా ఇచ్చాడు. ఆ బంతిని చేతుల్లోకి తీసుకోవడంలో కీపర్ విఫలమయ్యాడు. దాంతో బంతి ఎక్కడ ఉందో కనీసం చూసుకోకుండా పరుగు కోసం ప్రయత్నించిన బ్యాటర్.. స్టంపౌట్ అయ్యాడు. దాంతో ఒకే బంతికి.. ఒకే సారి మెయిన్ అంపైర్ వైడ్ ఇవ్వగా.. స్క్వేర్ లెగ్ అంపైర్ ఔట్ ఇచ్చారు.ఫార్ వెస్ట్ జట్టు బౌలర్ హిమ్మత్ సింగ్ తన ఓవర్‌లోని ఆఖరి బంతిని లెగ్ సైడ్ వైడ్ రూపంలో విసిరాడు. దాంతో ఆ బంతిని హిట్ చేయడానికి ప్రయత్నించినా బ్యాటర్ బిపిన్ శర్మ విఫలమయ్యాడు. వికెట్ల వెనుక ఆ బంతిని చేతుల్లోకి తీసుకోవడంలో వికెట్ కీపర్ కూడా తొలుత ఫెయిలయ్యాడు. అయితే.. బంతి కీపర్ ఫ్యాడ్స్ మధ్యలో ఇరుక్కుంది.బంతిని చూడకుండా పరుగుకానీ.. బ్యాటర్ బిపిన్ శర్మకు బంతి ఎక్కడుందో తెలుసుకోలేకపోయాడు. బంతి వికెట్ కీపర్‌ను దాటి వెనక్కి వెళ్లిపోయింది అనుకుని.. పరుగు కోసం క్రీజు వెలుపలికి వచ్చాడు. అయితే.. కాళ్ల మధ్య ఇరుక్కుని ఉన్న బంతిని తీసుకున్న వికెట్ కీపర్ క్షణాల్లో బెయిల్స్ ఎగరగొట్టేశాడు. దాంతో ఆశ్చర్యపోయిన బిపిన్ శర్మ నిరాశగా పెవిలియన్ బాట పట్టాల్సి వచ్చింది.ధోనీని గుర్తు చేసుకుంటున్న నెటిజన్లుతెలివిగా బ్యాటర్‌ను బోల్తా కొట్టిస్తూ.. స్టంపౌట్ చేసిన వికెట్ కీపర్ ఎల్లో కలర్ జెర్సీ వేసుకుని ఉండటం.. అతని జెర్సీ నెంబరు కూడా 7గా ఉండటంతో అందరూ ధోనీతో పోలిక తెస్తున్నారు. 2020లో అంతర్జాతీయ క్రికెట్‌కి గుడ్ బై చెప్పేసిన ధోనీ.. కేవలం ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్న విషయం తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ.. ఐపీఎల్ 2025 సీజన్ కోసం రూ.4 కోట్లకి తెలిసిందే.

# గబ్బాలో మూడోరోజూ టీమిండియాకి తప్పని నిరాశ.. పీకల్లోతు కష్టాల్లోకి నెట్టేసిన టాప్ ఆర్డర్



ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో భారత్ జట్టు ఒత్తిడిలోకి వెళ్లిపోయింది. మ్యాచ్‌లో మూడో రోజైన సోమవారం ఆట ముగిసే సమయానికి భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 51/4తో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్ (33 బ్యాటింగ్: 64 బంతుల్లో రోహిత్ శర్మ (0 బ్యాటింగ్: 6 బంతుల్లో) ఉన్నారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేయగా.. భారత్ జట్టు ఇంకా 394 పరుగులు వెనకబడి ఉంది. వర్షం, వెలుతురులేమి కారణంగా ఈరోజు దాదాపు రెండు సెషన్ల ఆట తుడిచిపెట్టుకుపోయింది.

6 వికెట్లు పడగొట్టిన బుమ్రామ్యాచ్‌లో మూడో రోజైన సోమవారం ఓవర్ నైట్ స్కోరు 405/7తో తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు.. తొలి సెషన్‌లోనే 445 పరుగులకి ఆలౌటైంది. ఆ జట్టులో ఈరోజు అలెక్స్ క్యారీ 70 పరుగులు చేయగా.. నిన్న ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ శతకాలు నమోదు చేసిన విషయం తెలిసిందే. భారత్ బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 6 వికెట్లు, మహ్మద్ సిరాజ్ రెండు, అక్షదీప్, నితీశ్ రెడ్డి చెరో వికెట్ పడగొట్టారు.సింగిల్ డిజిట్‌కే టాప్ ఆర్డర్ఆస్ట్రేలియా ఆలౌట్ తర్వాత మొదటి ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ జట్టుకి ఆరంభం నుంచి వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూ వచ్చాయి. యశస్వి జైశ్వాల్ (4), శుభమన్ గిల్ (1), విరాట్ కోహ్లీ (3), రిషబ్ పంత్ (9) వరుసగా సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్‌కి చేరిపోయారు.వర్షంతో రాహుల్ ఇబ్బందిఒకవైపు వికెట్లు కోల్పోతుండగా.. మరోవైపు వర్షం కూడా టీమిండియాను ఇబ్బంది పెట్టింది. దాంతో క్రీజులోని కేఎల్ రాహుల్ కూడా ఏకాగ్రతతో ఆడటానికి ఇబ్బందిపడుతూ కనిపించాడు. రాహుల్‌తో పాటు ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నాడు. కానీ.. గత మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ రోహిత్ శర్మ సింగిల్ డిజిట్ స్కోరుకే ఔటైన విషయం తెలిసిందే.సిరీస్ ప్రస్తుతం సమంఐదు టెస్టుల ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇప్పటికే రెండు టెస్టు మ్యాచ్‌లు ముగిశాయి. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో భారత్ జట్టు 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా 10 వికెట్ల తేడాతో గెలిచింది. దాంతో.. ప్రస్తుతం సిరీస్ 1–1తో సమం అయ్యింది.

# ఇక నువ్వు మారవు.. రిటైర్ అయిపో.. విరాట్ కోహ్లీపై మండిపడుతున్న అభిమానులు, మాజీ క్రికెటర్లు



విరాట్ కోహ్లీ తీరు మారలేదు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడి వికెట్ పారేసుకునే తన బలహీనతను బ్రిస్బేన్ లో జరుగుతున్న మూడో టెస్టులోనూ కొనసాగించాడు. టీమ్ అప్పటికే త్వరగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ఆడాల్సిన కోహ్లీ.. ఇలా ఔటవడం అభిమానులు, మాజీ క్రికెటర్లను తీవ్ర అసంతృప్తికి గురి చేస్తోంది. కోహ్లీ రిటైరవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తుండటం గమనార్హం.విరాట్ కోహ్లీ.. ఇక నువ్వు మారవా?ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ లోని గబ్బా స్టేడియంలో జరుగుతున్న మూడో టెస్టులోనూ టీమిండియా కష్టాల్లో పడింది. టాపార్డర్ వైఫల్యం.. కోహ్లీ బాధ్యతారాహిత్యమైన షాట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా పైచేయి సాధించేలా చేసింది. దీంతో ఎక్స్ లో రిటైర్ అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. విరాట్ కోహ్లీతోపాటు కెప్టెన్ రోహిత్ శర్మ రిటైరవ్వాలంటూ ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు.మూడో రోజు లంచ్ కు ముందు హేజిల్‌వుడ్ బౌలింగ్ లో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని వేటాడబోయి విరాట్ కోహ్లీ.. వికెట్ కీపర్ కేరీకి క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అతడు ఇలా ఔటవడం ఇదే తొలిసారి కాదు. చాలా రోజులుగా విరాట్ బలహీనత ఇదే. దానిని అతడు అధిగమించకపోవడంతో ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లీ టెస్టుల్లో నుంచి రిటైర్ కావాల్సిందే అని డిమాండ్ చేస్తున్నారు. ఈ టెస్టులో అతడు కేవలం 3 పరుగులకే ఔటయ్యాడు.గవాస్కర్, మంజ్రేకర్ ఆగ్రహంవిరాట్ కోహ్లీ ఔటైన తీరుపై అటు మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సంజయ్ మంజ్రేకర్ లాంటి వాళ్లు కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడాల్సిన అవసరం ఏముందంటూ గవాస్కర్ మండిపడ్డాడు. ఈ మ్యాచ్ లో కామెంటరీ చేస్తున్న అతడు.. విరాట్ ఔటవగానే తన అసహనం వ్యక్తం చేశాడు.“ఆ బంతి నాలుగో స్టంప్ పై పడి ఉంటే అర్థం చేసుకునేవాడిని. కానీ చాలా దూరంగా ఉంది. ఏడో, ఎనిమిదో స్టంప్ దగ్గర పడింది. అసలు దానిని ఆడాల్సిన అవసరం లేదు. అతడు చాలా నిరాశ చెంది ఉంటాడు. కోహ్లీ కాస్త ఓపిక పట్టి ఉంటే.. రాహుల్ తో కలిసి అలాగే ఆడుతూ ఉంటేవాడు” అని గవాస్కర్ అన్నాడు. రెండో టెస్టులోనూ కోహ్లీ ఇలా ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడి వికెట్ పారేసుకున్నాడు.2004లో సచిన్ టెండూల్కర్ ఇలాగే ఇబ్బంది పడుతున్న సమయంలో ఆఫ్ స్టంప్ కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడకుండా ఎలా తనను తాను నిగ్రహించుకున్నాడో చూసి నేర్చుకోవాలని పలువురు కోహ్లీకి సూచిస్తున్నారు. అటు మరో మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా కోహ్లీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతని పేరు ప్రస్తావించకుండా టీమ్ లో కొందరు బ్యాటర్లు పదే పదే ఒకే తప్పును రిపీట్ చేస్తున్నారని, ఈ విషయంలో బీసీసీఐ ఆలోచించి బ్యాటింగ్ చేశాడు.

# అప్పుడే మూడు వికెట్లు డౌన్.. కోహ్లీ మళ్లీ ఫెయిల్.. కష్టాల్లో టీమిండియా




ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా కష్టాల్లో పడింది. మరోసారి ఆసీస్ పేసర్లు స్టార్క్, హేజిల్‌వుడ్ ధాటికి మూడో రోజు లంచ్ సమయానికి 3 వికెట్లు కోల్పోయి 22 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్, గిల్, కోహ్లీ ఇప్పటికే పెవిలియన్ చేరారు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 445 రన్స్ చేయగా.. టీమిండియా పీకల్లోతు కష్టాల్లో పడింది.కోహ్లీ.. మళ్లీ ఫెయిల్బ్రిస్బేన్ టెస్టులో టీమిండియా టాపార్డర్ మరోసారి నిరాశ పరిచింది. ఆస్ట్రేలియా పేసర్లు స్టార్క్, హేజిల్‌వుడ్ ధాటికి మూడో రోజు లంచ్ సమయానికి 3 వికెట్లు కోల్పోయి 22 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (4), శుభ్‌మన్ గిల్ (1), విరాట్ కోహ్లీ (3) ఔటయ్యారు. స్టార్క్ 2, హేజిల్‌వుడ్ ఒక వికెట్ తీసుకున్నారు.ఆస్ట్రేలియాను మొదట్లోనే కట్టడి చేసి తర్వాత చేతులెత్తేయగా.. ఇప్పుడు బ్యాటింగ్ లోనూ తడబడుతూ మూడో రోజే మ్యాచ్ పై ఆశలు వదిలేసే పరిస్థితి తీసుకొచ్చింది. ఇండియా ఇన్నింగ్స్ తొలి ఓవర్ రెండో బంతికే షాక్ తగిలింది.

# గబ్బా టెస్ట్‌లో బుమ్రా డబుల్ ఫీట్.. ఆస్ట్రేలియా టూర్‌లో 50 టెస్ట్ వికెట్లు..!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో మూడోరోజు భారత స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా డబుల్ ఫీట్ సాధించాడు. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరుగుతున్న బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బుమ్రా 76 పరుగులిచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. ఈ సిరీస్‌లో టీమిండియా సక్సెఫుల్ బౌలర్‌గా బుమ్రా నిలిచాడు. పెర్త్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.మూడో టెస్ట్‌లో రెండోరోజు ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ జోడీ నాలుగో వికెట్‌కు భారీ భాగస్వామ్యం నెలకొల్పింది. ఈ భాగస్వామ్యానికి బుమ్రా బ్రేక్ వేస్తూ.. ఇద్దరిని పెవిలియన్‌కు పంపాడు. కొత్త బంతితో తొలి సెషన్‌లో ఆస్ట్రేలియాను ఇబ్బందులకు గురి చేశాడు. ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీలను అవుట్ చేసి షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత ట్రావిస్ హెడ్, స్మిత్ జోడీ నాలుగో వికెట్‌కు 242 పరుగుల భాగస్వామ్యం నమోదు చేయగా.. ఇద్దరిని వరుసగా ఔవుట్ చేశాడు. స్మిత్‌ను రోహిత్ శర్మ క్యాచ్ పట్టగా.. వికెట్ కీపర్ రిషబ్ పంత్ చేతికి హెడ్ చిక్కాడు. అలాగే, మిచెల్ మార్ష్ ఇచ్చిన క్యాచ్ బుమ్రా ఒడిసిపట్టాడు.ప్రసన్నను అధిగమించిన మిస్టరీ బౌలర్మూడోరోజు సైతం బుమ్రా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మిచెల్ స్టార్క్.. బుమ్రా బౌలింగ్‌లో పంత్‌కి క్యాచ్ అవుట్ అయ్యాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు బుమ్రా అత్యధికంగా వికెట్లు తీశాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 18 వికెట్లు తీశాడు. మిస్టరీ బౌలర్ స్పెల్ బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో టీమిండియా బౌలర్ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. ఇంతకు ముందు జనవరి, 1968లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 104 పరుగులకు ఆరు వికెట్లు తీసిన ఎరపల్లి ప్రసన్నను అధిగమించాడు.ఆస్ట్రేలియా గడ్డపై 50 వికెట్లు..ఆస్ట్రేలియా పర్యటనలో జస్ప్రీత్ బుమ్రా 50 టెస్ట్ వికెట్ల ఫీట్‌ను అందుకున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై బుమ్రా కంటే ఉమేశ్ యాదవ్ ఎక్కువ వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా ఘనత సాధించాడు. ఉమేశ్ 17 మ్యాచ్‌ల్లో 53 వికెట్లు తీశాడు. బుమ్రా కేవలం 10 మ్యాచ్‌ల్లోనే 50 వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. ఈ ఫాస్ట్ బౌలర్ సగటు 17.62 కాగా.. కపిల్‌దేవ్ రికార్డును సైతం అధిగమించే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలో కపిల్ దేవ్ 51 వికెట్లు పడగొట్టాడు. ఈ మూడో టెస్ట్‌లోనే ఉమేశ్, కపిల్ దేవ్‌ను అధిగమించే ఛాన్స్ ఉన్నది.



# బౌలర్ ఆకాశ్ దీప్‌పై సీరియస్ అయిన రోహిత్ శర్మ..



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడవ టెస్టు.. మూడవ రోజు భారత కెప్టెన్ రోహిత్ శర్మ తన సహనాన్ని కోల్పోయాడు. బౌలర్ ఆకాశ్ దీప్‌ను తిట్టేశాడు. ఆస్ట్రేలియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్న సమయంలో.. ఆకాశ్ దీప్ 114 ఓవర్ వేశాడు. అయితే ఆ ఓవర్‌లో భారీ వైడ్ వేశాడు. ఇక కీపర్ రిషబ్ పంత్.. తన ఎడమవైపు డైవ్ చేస్తూ పట్టుకున్నాడు. చాలా కష్టంగా అతను కీపింగ్ చేయాల్సి వచ్చింది. ఆఫ్ స్టంప్‌పై దూరం విసిరిన ఆ బంతి పట్ల.. కెప్టెన్ రోహిత్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశాడు. మెదడు ఉందా అన్నట్లు తిట్టుతూ సంకేతం చేశాడు. అబే సర్ మె కుచ్ హై అని రోహిత్ ఆవేశంగా అనేశాడు. ఆ తిట్టు కాస్త .. స్టంప్ మైక్‌కు చిక్కింది. ఇక కామెంటరీ బాక్సులో జోకులు పూశాయి.మరో వైపు ఇవాళ ఆట నిలిచిపోయే సమయానికి ఇండియా 4 వికెట్లకు 51 రన్స్ చేసింది. కేఎల్ రాహుల్ 33, రోహిత్ శర్మ ఖాతా తెరవకుండా క్రీజ్‌లో ఉన్నారు.

# ఎంపీ రాఘవ్ చద్దా బౌలింగ్‌లో.. సిక్సర్‌తో సెంచరీ పూర్తి చేసిన అనురాగ్ ఠాకూర్..



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన ఎంపీలు.. ఆదివారం క్రికెట్ మ్యాచ్ ఆడాడు. ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో ఆ మ్యాచ్ జరిగింది. 2025 నాటికి టీబీ విముక్తి భారత్ లక్ష్యంతో ఆ మ్యాచ్‌ను నిర్వహించారు. 20 ఓవర్ల క్రికెట్ మ్యాచ్‌లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లోక్‌సభ స్పీకర్ లెవన్ జట్టు భారీ స్కోర్ చేసింది. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ 111 రన్స్ స్కోర్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ఆ జట్టు 73 రన్స్ తేడాతో నెగ్గింది.అయితే అనురాగ్ ఠాకూర్ సిక్సర్‌తో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. రాఘవ్ చద్దా బౌలింగ్‌లో అతను సిక్సర్ కొట్టి వంద మైలురాయి అందుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది. కెప్టెన్ అనురాగ్ ఠాకూర్ 59 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. లోక్‌సభ స్పీకర్ జట్టు తొలుత బ్యాటింగ్ చేసిన 250 రన్స్ స్కోర్ చేసింది. అయితే చైర్మెన్ లెవన్ జట్టు ఆ లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. ఆ జట్టు కేవలం 178 రన్స్ మాత్రమే చేసింది. దాంట్లో మాజీ క్రికెటర్ అజారుద్దీన్ అత్యధికంగా 74 రన్స్ చేశాడు. అనురాగ్ ఠాకూర్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

# మళ్లీ అదే తప్పు చేసిన కోహ్లీ.. బ్రిస్బేన్‌లోనూ అదే రీతిలో ఔట్..

**బ్రిస్బేన్:** దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లీ బ్యాటింగ్ ఇబ్బందులతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. పెర్త్‌లో సెంచరీ చేసిన అతను.. బ్రిస్బేన్‌లో జరుగుతున్న మూడవ టెస్టు మూడవ రోజు కేవలం 3 రన్స్‌కే ఔటయ్యాడు. కోహ్లీ తన ఆటతీరును మార్చుకోలేకపోతున్నట్లు స్పష్టం అవుతున్నది. ఆస్ట్రేలియా టూర్‌లో అతని బ్యాటింగ్ కష్టాలు కొనసాగుతున్నాయి. ఆఫ్ సైడ్ బంతిని డ్రైవ్ చేయబోయి.. మరోసారి అతను కీపర్‌కు చిక్కాడు. ఆస్ట్రేలియా పిచ్‌లపై ఇలా కోహ్లీ ఔట్ కావడం కామన్‌గా మారింది. ఆసీస్ పేస్ బౌలర్లు తమ లెన్త్, బౌన్స్‌తో కోహ్లీని కన్ఫ్యూజ్ చేస్తున్నారు. దీంతో అతను ఈజీగా తన వికెట్‌ను సమర్పించుకుంటున్నాడు. ఇవాళ కూడా ఆఫ్ స్టంప్‌కు దూరంగా వెళ్తున్న బంతిని ఆడబోయి కోహ్లీ ఔటయ్యాడు. జోష్ హేజిల్‌వుడ్ వేసిన వైడ్ డెలివరీని కొట్టబోయి దొరికిపోయాడు. కీపర్ అలెక్స్ క్యారీ ఈజీగా ఆ క్యాచ్ పట్టేశాడు.విరాట్ ఆడుతున్న తీరుపై అభిమానలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ వెళ్తున్న బంతుల్ని ఎందుకు కోహ్లీ ఆడుతున్నాని ప్రశ్నించారు. కోహ్లీ కెరీర్ ఇటీవల ఒడిదిడుకులకు లోనైంది. ఈ మధ్య భారీ ఇన్నింగ్స్ ఆడిన సందర్భాలు కూడా తక్కువయ్యాయి. దూరంగా వెళ్తున్న బంతిని కొట్టబోయి.. కోహ్లీ ఔటైన విధానం అతనిలో ఉన్న ఆందోళనను స్పష్టం చేస్తున్నది. క్రీజ్‌లో ఎక్కువ సేపు గడపలేకపోతున్న కోహ్లీపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ నడుస్తోంది. ఇంటర్నెట్ యూజర్లు రకరకాల కామెంట్లతో చెలరేగిపోతున్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# సీమ బ్యాక్‌డ్రాప్ లవ్‌స్టోరీతో అఖిల్ అక్కినేని కొత్త సినిమా..

కెరీర్‌లో సరైన బ్రేక్ ఎదురుచూస్తున్న యాక్టర్లలో ఒకరు అక్కినేని అఖిల్ గతేడాది సురేందర్ రెడ్డి దర్శకత్వంలో నటించిన ఏజెంట్ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఇప్పటివరకు నటించిన బ్యాక్ టు బ్యాక్ సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయకపోవడంతో.. అఖిల్ నెక్స్ట్ ఏ సినిమా ప్రకటిస్తాడా.. ? అని ఎదురుచూస్తున్న వారి కోసం కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది.అఖిల్ కొత్త ప్రాజెక్ట్ రాయలసీమ బ్యాక్ డ్రాప్‌లో సాగే ప్రేమ కథని తెలుస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ లాంచ్ కూడా పూర్తయినట్టు



వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి ఎస్ థమన్ సంగీతం అందించనున్నాడు. అంతేకాదు ఈ మూవీలో డ్యాన్సింగ్ క్వీన్ శ్రీలీల అఖిల్‌కు జోడీగా కనిపించబోతుందని.. హోంబ్యానర్లపై నాగార్జున, నాగవంశీ సంయుక్తంగా తెరకెక్కించనున్నారని ఇన్ సైడ్ టాక్.మురళీ కిశోర్ అబ్బూరు వినరో భాగ్యము విష్ణు కథ చిత్రాన్ని తెరకెక్కించాడు. మరి ఈ డైరెక్టర్ అఖిల్‌కు మంచి బ్రేక్ ఇస్తాడా..? అన్నది తెలియాల్సి ఉంది. అఖిల్ నిశ్చితార్థం జైనబ్ రవ్జీ నవంబర్ 26న ఘనంగా జరిగింది. వీరి వెడ్డింగ్ వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

# ప్రభుత్వ ఆస్తులను కొనుగోలు చేస్తున్నారంటూ ప్రచారం.. క్లారిటీ ఇచ్చిన విఘ్నేశ్ శివన్


లేడీ సూపర్ స్టార్ నయనతార ఆమె భర్త విఘ్నేశ్ శివన్ ఇటీవలే తరచూ వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అందుకు ప్రధాన కారణం తమిళ స్టార్ ధనుష్‌తో వివాదమే. ఇక ఇప్పుడు విఘ్నేశ్ గురించి ఓ వార్త తెగ ప్రచారం జరుగుతోంది. ఆయన పుదుచ్చేరి ప్రభుత్వ ఆస్తులను కొనుగోలు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై విఘ్నేశ్ తాజాగా స్పందించారు. విఘ్నేశ్ శివన్ ఇటీవలే పుదుచ్చేరి వెళ్లి అక్కడి పర్యాటక శాఖ మంత్రిని కలిసిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఆయనే సోషల్ మీడియా వేదికగా స్వయంగా ప్రకటించారు. దీంతో ఆయన పుదుచ్చేరిలో ప్రభుత్వ ఆస్తిని కొనుగోలు చేస్తున్నారంటూ వార్తలు వచ్చాయి. అందుకోసమే పర్యాటక శాఖ మంత్రిని కలిశారంటూ ప్రచారం జరిగింది. దీనిపై విఘ్నేశ్ క్లారిటీ ఇచ్చారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు.'నేను పుదుచ్చేరిలో ప్రభుత్వ ఆస్తులను కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై నేను క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. నేను నా తదుపరి చిత్రం షూటింగ్



చేసుకునేందుకు అనుమతి కోసం అక్కడికి వెళ్లాను. ఆ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రిని, పర్యాటక శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశాను. అప్పుడు స్థానిక మేనేజర్ కూడా నాతోనే ఉన్నారు. నా మీటింగ్ అయిన తర్వాత ఆయన (లోకల్ మేనేజర్) ఆస్తుల కొనుగోలు విషయమై అక్కడి సిబ్బందితో చర్చించారు. దీంతో అది నాకోసమే అని అంతా పొరబడ్డారు. ఈ విషయంతో నాకు ఎలాంటి సంబంధం లేదు' అని ఇన్‌స్టా వేదికగా ఓ పోస్టులో క్లారిటీ ఇచ్చారు. విఘ్నేశ్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి హీరోహీరోయిన్లు. ఎస్.జె.సూర్య, యోగిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని రౌడీ పిక్చర్స్, 7 స్క్రీన్ స్టూడియో సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# సల్మాన్ ఖాన్ సికిందర్ టీజర్ టైం ఫిక్స్.. డబుల్ ట్రీట్‌కు రెడీనా..?

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం 'సికందర్' కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందగా.. విడుదల తేదీని ప్రకటించాల్సి ఉంది. కాగా అప్‌డేట్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త బయటకు వచ్చింది. సికిందర్ టీజర్ టైం రానే వచ్చింది. సల్మాన్‌ఖాన్ బర్త్ డే సందర్భంగా డిసెంబర్ 27న సికిందర్ టీజర్ విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇంకేంటి మరి సల్లూభాయ్ అభిమానులు




డబుల్ సెలబ్రేషన్స్‌కు రెడీగా ఉండండి. ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్న ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నదియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నదియాద్వాలా నిర్మిస్తుండగా.. పాపులర్ యాక్టర్ సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో మురుగదాస్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడని బీటౌన్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు ఎమోషన్స్‌ను హైలెట్ చేస్తూనే.. మరోవైపు అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించే హై ఆక్షన్ యాక్షన్ ఉండబోతున్నాయట.

# సినిమా షూటింగ్‌లో ప్రభాస్‌కు గాయం.!

అగ్ర కథానాయకుడు ప్రభాస్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఓ సినిమా షూటింగ్‌లో భాగంగా.. ఆయన గాయపడినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన విశ్రాంతి తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఈ విషయాన్ని ప్రభాస్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.ఆయన ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కల్కి 2898 ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా రూ.1100 కోట్లకు



పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాను వచ్చే ఏడాది జపాన్‌లో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 3న జపాన్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా జపాన్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొనాల్సి ఉంది ప్రభాస్. అయితే తాను ఆ వేడుకకు రాలేకపోతున్నానని ప్రభాస్ వెల్లడించారు. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు, అభిమానానికి ధన్యవాదాలు. జపాన్‌లోని అభిమానులని కలవాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. కానీ మూవీ షూటింగ్‌లో నా కాలుకు గాయమైంది. దీంతో ఈ జపాన్‌కు రాలేకపోతున్నా.. ఈ విషయంలో నన్ను క్షమించండి అంటూ ప్రభాస్ రాసుకొచ్చారు.


# మూడేండ్లకే తబలా పట్టిన ఉస్తాద్.. 'జాకీర్ హుస్సేన్' జీవిత ప్రయాణం.!

ప్రముఖ తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూసిన విషయం తెలిసిందే. అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కోలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలోనే ఆయన మృతికి భారత ప్రధానితో పాటు పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు. అయితే మూడేళ్లకే తబల పట్టి, ఏడేళ్లకే ప్రదర్శనలతో పాటు.. 12ఏళ్లకే అంతర్జాతీయ కచేరీలు నిర్వహించిన జాకీర్ హుస్సేన్ గొప్పతనం గురించి ఆయన భారతదేశానికి అందించిన సేవల గురించి తెలుసుకుందాం.ప్రఖ్యాత తబలా విద్వాంసుడు ఉస్తాద్ అల్లా రఖా తనయుడే జాకీర్ హుస్సేన్. జాకీర్ 1951 మార్చి 09న ముంబైలో జన్మించాడు. తన తండ్రిని తబల వాయించడం చూసి మూడేళ్లకే తబల పట్ల ఆసక్తిని పెంచుకున్నాడు. దీంతో మూడేళ్ల వయసులోనే తబల పట్టి ఏడేళ్ల వయసులోనే వాద్యంపై పట్టు సాధించడంతో పాటు ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత కచేరీలు కూడా నిర్వహించారు.12 ఏండ్ల వయసుకే.. అంతర్జాతీయ సంగీత ప్రదర్శనలు ఇచ్చిన విద్వాంసుడిగా చరిత్ర సృష్టించాడు. హిందుస్తానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తిరుగులేకుండా అయ్యాడు. ఒకవైపు సంగీతంలో తన



ముద్రవేస్తూనే.. ఎకనామిక్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్నాడు. ఆయనకు భార్య ఆంటోనియా మిన్నెకోల కుమార్తెలు అనీసా ఖురేషి, ఇసాబెల్లా ఖురేషి ఉన్నారు. క్లాసికల్ డాన్సర్ అయిన ఆంటోనియాను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు జాకీర్. ఆరు దశాబ్దాల సంగీత ప్రయాణంలో హుస్సేన్ అనేకమంది ప్రఖ్యాత అంతర్జాతీయ కళకారులతో పనిచేశారు.1973లో ఇంగ్లీష్ గిటారిస్ట్ జాన్ మెక్‌లాఫ్లిన్, వయోలిన్ వాద్యకారుడు ఎల్ శంకర్, పెర్కూషనిస్ట్ ప్లేయర్ టి ఎచ్ విక్కు వినాయక్‌తో కలిసి హిందుస్తానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో ఆయన సంగీత ప్రదర్శన ఇచ్చాడు. తన కెరీర్‌లో పండిట్ రవిశంకర్, అలీ అక్బర్ ఖాన్ శివకుమార్ శర్మలతో పాటు పలువురు దిగ్గజాలతో కలిసి పనిచేశాడు. భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని అంతర్జాతీయ ప్రేక్షకులకు చేరువ చేయడంలో ఆయనవంతుగా కృషిని అందించాడు. సంగీతం రంగంలో ఆయన అందించిన సేవలను భారత్‌తో పాటు ప్రపంచం గుర్తించింది. ప్రముఖ తాజ్ మహల్ టీ ఫేమస్ అవ్వడానికి ముఖ్య కారణం. జాకీర్. 1980లో ఈ యాడ్ కోసం అప్పట్లోనే రూ.50000 పారితోషికం అందుకొని రికార్డు సాధించాడు.జాకీర్ హుస్సేన్ ఇప్పటివరకు నాలుగు గ్రామీ అవార్డులు అందుకోగా.. భారత ప్రభుత్వం అతడిని.. 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్.. 2023లో పద్మవిభూషణ్‌లతో సత్కరించింది. అమెరికా %డ% భారతదేశం మధ్య సంబంధాలలో అతని సాంస్కృతిక సహకారానికి గుర్తింపుగా 1990లో ఇండో-అమెరికన్ అవార్డును ప్రదానం చేశారు. ఇంకా ఇవే కాకుండా.. శాన్ ఫ్రాన్సిస్కో జాజ్ సెంటర్ హుస్సేన్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును ఇచ్చింది. ముంబై విశ్వవిద్యాలయం 2022లో సంగీత రంగంలో ఆయన చేసిన విశేష కృషికి గౌరవ డాక్టర్ ఆఫ్ లా డిగ్రీని ప్రదానం చేసింది.

# ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్.. లైలాగా విశ్వక్‌సేన్ థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్




టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్‌వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి 12. లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమాలో విశ్వక్‌సేన్ లేడీ గెటప్‌లో కనిపించబోతుండగా.. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది.తాజాగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. ఈ చిత్రాన్ని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. లైలా తొలి గులాబీ న్యూయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటున్నారు.ఈ చిత్రంలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీకి తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటివరకు మాస్ రోల్స్‌లో అలరించిన విశ్వక్‌సేన్ ఈ సారి లేడీ గెటప్‌లో ఎలాంటి సస్పెన్స్ నెలకొంది.

# ట్రెండింగ్‌లో నాని నయా లుక్.. ఇంతకీ ఏ సినిమా కోసమో..?

ఓ ఈ ఏడాది సరిపోదా శనివారం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని. ఈ సక్సెస్‌తో ఫుల్ జోష్ మీదున్న నాని బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఒకటి హిట్ 3 శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 2లో కూడా నటిస్తుండగా.. ఈ చిత్రం ది ప్యారడైజ్ టైటిల్‌తో రాబోతుంది.ఇదిలా ఉంటే తాజాగా నాని కొత్త లుక్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. వైట్ బ్లేజర్‌లో సాల్ట్ పెప్పర్ లాంగ్ హెయిర్ లుక్‌లో కనిపిస్తున్న లుక్ సోషల్



మీడియాను షేక్ చేస్తోంది. ఇంతకీ ఈ అవతారం ఏ సినిమా కోసమనే కదా మీ డౌటు. నాని హిట్ 3 కశ్మీర్ షెడ్యూల్ కోసం ఇలా మారిపోయాడని ఇన్‌సైడ్ టాక్. తాజా లుక్ ఆన్‌లైన్‌లో వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది.హింస, రక్తపాతం, తుపాకులు, గ్లోరీ, ఒక మనిషి.. అంటూ ది ప్యారడైజ్ టైటిల్‌తో రాబోతున్న చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌లో దసరా ఫేం సుధాకర్ చెరుకూరి తెరకెక్కిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో నాని హై ఎనర్జిటిక్ యాక్షన్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861